19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

గురువారం 6 నవంబరు 2025 | పేజీలు 8



కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని శివాలయాలు శివనామ స్మరణంతో మారుమోగాయి. తెల్లవారుజాము నుంచే ఆలయాలు కిటకిటలాడాయి. నిర్వాహకులు ఆలయాల్లో ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేశారు. బుధవారం రాత్రి జ్వాలాతోరణానికి పెద్దసంఖ్యలో తరలిరావడంతో రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి.

# శివోహం













## 7 నుంచి రాష్ట్ర స్థాయి షూటింగ్ పోటీలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆధ్వర్యంలో అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి షూటింగ్ కాంపిటీషన్స్ (టోర్నమెంట్ కం సెలక్షన్స్) 7, 8, 9న నెక్స్‌జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఒంగోలులో జరుగుతాయి. ఈ రాష్ట్రస్థాయి షూటింగ్ టోర్నమెంట్ కం సెలక్షన్స్ నిర్వహణ నిమిత్తం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబుని ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.కిరణ్ కుమార్, స్కూల్ గేమ్స్ సెక్రటరీస్ డాక్టర్ చక్కా వెంకటేశ్వర్లు, ఏ.శిరీషకుమారి జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు కలెక్టర్‌ని కలవడం జరిగింది. ఈ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ సంబంధించి రాష్ట్రంలోనే అన్ని జిల్లాల నుంచి దాదాపు 700 మంది క్రీడాకారులు, కోచ్ మేనేజర్స్ టోర్నమెంట్ అఫీషియల్స్ కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అబ్జర్వర్ హాజరవుతారని కలెక్టర్‌కి జిల్లా విద్యాశాఖ అధికారి వివరించడం జరిగింది. ఈ



టోర్నమెంట్‌కి హాజరయ్యే క్రీడాకారులకు అకామిడేషన్, భోజన వసతి, ట్రాన్స్పోర్ట్ టోర్నమెంట్ వెన్యూస్ అన్ని విషయాలను సిద్దపరిచామని కలెక్టర్‌కి జిల్లా విద్యాశాఖ అధికారి తెలియజేయడం జరిగింది. ఈ టోర్నమెంట్ను విజయవంతం చేయగలరని

మిగతా 6లో

## మరమ్మతు పనులు పరిశీలించిన కలెక్టర్ వినోద్‌కుమార్

సూర్యప్రతినిధి, బాపట్ల

బాపట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్నిసుందరంగా తీర్చి దిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. కలెక్టరేట్ లో జరుగుతున్న ఆధునికరణ మరమ్మతు పనులను కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలోని పలు విభాగాల గదులతో పాటు, ప్రాంగణంలో పర్యటించి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ కలెక్టరేట్ ప్రాంగణంలోని ప్రతి విద్యుత్ స్తంభానికి ఒక విద్యుత్ దీపం ఏర్పాటు చేయాలని మునిసిపల్ డిఈని కలెక్టర్ ఆదేశించారు. డిఎంఎఫ్



నిధులతో చేపట్టిన కలెక్టర్ కార్యాలయ భవనం మరమ్మతు పనులను ఆయన పరిశీలించారు. వర్షాకాలంలో భవనంలో వాన కురుస్తునందున స్లాబ్ కి పైభాగంలో కాంక్రీట్ తో ప్లాస్టింగ్ చేయాలని సూచించారు. దస్త్రాలను నిల్వ చేయడానికి ప్రత్యేక గది లేకపోవడంతో ఎదుర్కొంటున్న ఇబ్బందులను కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు కలెక్టరు దృష్టికి తెచ్చారు. భవనంపై భాగంలో రికార్డుల రూము నిర్మించాలని ఆర్అండ్‌బి డిఈ, కలెక్టరేట్ ఏవోలకు తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, మున్సిపల్ డి ఈ, ఆర్అండ్‌బి ఇంజినీరింగ్ అధికారులు, తదితరులు ఉన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### తుపాను విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొన్న అధికార యంత్రాంగం

### జిల్లా కలెక్టర్ రాజాబాబును కలిసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ దంపతులు

### తక్షణ అవసరాలకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చిన కలెక్టర్

దర్శి, మేజర్‌న్యూస్: తుఫాన్ బీభత్సంతో ధ్వంసమైన రోడ్లు కాలువలు తిరిగి పునర్ నిర్మించుకునేందుకు నిధులు మంజూరు చేయాలని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి జిల్లా కలెక్టర్ రాజాబాబును కోరారు. బుధవారం ఒంగోలులో కలెక్టర్ కార్యాలయంలో యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, గొట్టిపాటి లక్ష్మిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తుపాను బీభత్సంతో నియోజకవర్గంలో ఆస్తి నష్టం పంట నష్టాలపై నివేదిక అందజేశారు. ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్, ఎన్ఎస్పి, ఆర్‌డబ్ల్యూఎస్, రోడ్లుల మరమ్మతులకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని గ్రామాల వారీగా దెబ్బతిన్న రోడ్లు, కాలువలతో కూడిన అంచనాలతో నివేదికను అందజేశారు. ముఖ్యంగా దర్శి ప్రాంతంలో మిర్చి, పొగాకు, పండ్లతోటలు దెబ్బతిన్నాయని వివరించారు. దీనిపై కలెక్టర్ రాజాబాబు సానుకూలంగా స్పందించి



ప్రభుత్వానికి నివేదిస్తానని, తక్షణ అవసరాలకు అవసరమైన నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు వివరించారు. అత్యవసరం కింద దర్శి వాటర్ ఫిల్టర్ బెడ్లను మరమ్మతులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారన్నారు. దర్శి ప్రాంతంలో

మిగతా 6లో

## త్రికోటేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: కార్తీక పౌర్ణమి సందర్భంగా కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామిని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, ధర్మపత్ని బాలకొండమ్మతో కలిసి దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటి దీపోత్సవంలో పాల్గొని కోటి దీపోత్సవ ప్రజ్వలనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు అరవింద్‌బాబు, చీరాల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్, ఆలయ ధర్మకర్త అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com





## లింగాద్భవ స్వామి దేవస్థానంలో భక్తుల తాకిడి

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ లింగోద్భవ స్వామి వారి దేవస్థానానికి అనేక ప్రాంతాల నుండి భక్తులు విచ్చేసి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు జరిపించుకున్నారు వచ్చిన భక్తులకు ఆలయ అర్చక స్వామి గండిభట్ల సాంబమూర్తి తన బృందంతో పూజా కార్యక్రమాలు జరిపి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.ప్రదోషకాలంలో ఆలయ ముఖ మండపంలో సహస్ర దీపారాధన సేవ నిర్వహించారని దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పరిమి రామకృష్ణ సాయి బాబు ఒక ప్రకటనలో తెలియపరిచారు.



## తేళ్ల రాంబాబు ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ

చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాల వైయస్సార్సీపి ఇంచార్జ్ కరణం వెంకటేష్ ధర్మపత్నిగీతమ్మలకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలుపుతూ చీరాల వైయస్ఆర్సీపీ నాయకులు తేళ్ల రాంబాబు ఆధ్వర్యంలో చీరాల మండలం ఈపూరుపాలెం దగ్గర కాలువ కట్ట మీద ఉన్న వృద్ధులకు, పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తేళ్ల రాంబాబు మాట్లాడుతూ మా నాయకుడు కరణం వెంకటేష్ అయన సతీమణి గీతమ్మలు ఆ భగవంతుడి ఆశీస్సులతో నిండు నూరెళ్ళు ఆయురారోగ్యాలతో తులతూగాలని ఆ భగవంతున్ని వేడుకోవడం జరిగిందని అన్నారు.



## అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి నిజామ్ సాయం

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: చందోలు గ్రామంలోని జుల్ఫా లాంఫా వీధిలో ఎం డి హనీఫ్ అనే వ్యక్తి దర్జీ(టైలర్) వృత్తి చేస్తూజీవనం చేస్తున్నారు. ఈ క్రమంలో జీవనం సాగిస్తూ కుటుంబ అవసరాల కోసం పనిచేస్తూ పేదరికంలో ఉన్నారు. ఈ సమయం లో మొన్న కురిసిన తుఫాన్ ప్రభావం తో ఇల్లు కూడా నీళ్ల తో నిండి ఇబ్బందులకు గురి అయ్యారు. విషయం తెలుసు కున్న టీడీపీ యువనాయకులు నిజామ్ ఈ రోజు ఇబ్బందుల్లో ఉన్న వ్యక్తి కి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఆకలి తో బాధపడ కుండ కడుపు నింపుకోవాలి అని నిజామ్ ఆశించి సాయం అందించారు. ఈ సందర్భంగా నిజామ్ మాట్లాడుతూ తన రాజకీయ గురువు అయిన శాసన సభ్యులు వేగేసిన నరేంద్రవర్మ రాజు చేసే సేవలు, ఆయన స్ఫూర్తి తో ఇలా సాయం చేస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ కె బాజి, అమీర,ఎం డి సైదా పాల్గొన్నారు.



## గురువాణి కేంద్రంలో పౌర్ణమి ధ్యానం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం గణపవరం రోడ్డులోని గురువాణి ధ్యానకేంద్రంలో పౌర్ణమి ధ్యానం నిర్వహించారు.ఈ సందర్భంగా విజయవాడ ఎర్త్ పీస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ధ్యాన మాస్టర్ అమన్ హనీ అలీఖాన్ దంపతులు ధ్యానం గురించి మహావతార్ బాబాజీ జన్మ విశిష్టత, ఆత్మ విజ్ఞాన సందేశం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కూనం చంద్రశేఖర్, లీలా కుమారి దంపతులు పాల్గొన్నారు.

# మోర్తోటకు పోటెత్తిన భక్తులు







రేపల్లె, మేజర్‌న్యూస్: ఇటీవల కురిసిన తుఫాను కారణంగా భక్తుల శ్రేయస్సు దృష్ట్యా సముద్ర స్నానాలకు అనుకూలమైన సూర్యలంక నిజాంపట్నం దిండి పరిసవారిపాలెం బీచ్ లను అధికారులు తాత్కాలికంగా మూసివేయడంతో దక్షిణ కాశీగా పేరుందిన మోర్తోట గ్రామంలో గల శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ ముక్తేశ్వర స్వామి దేవస్థానము నందు కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం అధిక సంఖ్యలో భక్తులు వచ్చి పూజలు చేసుకున్నారు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు ఆయన సోదరులు శివప్రసాద్ రెవెన్యూ డివిజన్ అధికారి రామలక్ష్మి,డి ఎస్ పి ఆవుల శ్రీనివాసరావు, తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు, సి ఐ మల్లిఖార్జున రావు లతో కలిసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా తగు చర్యలు తీసుకున్నారు. కృష్ణ నదిలో స్నానాలు చేయడానికి ఇటీవల వచ్చిన తుఫాను కారణంగా నదిలో సుడిగుండాలు ఏర్పాటు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అధికారులు జల్లి స్నానము ఏర్పాటు చేసి భక్తులకు ప్రశాంతంగా స్నానం చేయడానికి వసతులు ఏర్పాటు చేశారు అదేవిధంగా మహిళా భక్తులు తమ దుస్తులను మార్చుకునేందుకు ప్రత్యేకమైన సదుపాయాలు ఏర్పాటు చేశారు. దేవస్థానంకు భక్తు లకు క్యూలైన్ లో మంచినీటి సదుపాయం ఏర్పాటు చేసి ఎవరైనా అనారోగ్యంతో ఇబ్బందులు పడతారేమోనని మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తుల వాహన ములకు పార్కింగ్ ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులకు అర్చకులు సురేష్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలను అందజేశారు.

## ‘ప్రతి ఇంటా స్వదేశీ - ఇంటింటా స్వదేశీ’ ప్రతిజ్ఞ



అద్దంకి, మేజర్‌న్యూస్: ఆత్మ నిర్భర్ భారత్ సంకల్ప అభియాన్ ప్రతి ఇంటా స్వదేశీ ఇంటింటా స్వదేశీ కార్యక్రమం ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశాల మేరకు మండలంలోని మణికేశ్వరం గ్రామంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంమండల పార్టీ అధ్యక్షుడు ఈద చిన్న శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు కొండమూది బంగారు బాబు పాల్గొన్నారు. ప్రతి ఇంట స్వదేశీ ఇంటింటా స్వదేశీ కరపత్రాన్ని ప్రతిజ్ఞ చేశారు. ఇంటింటికి తిరిగి కరపత్రము మరియు స్టిక్కర్ ఇంటి గుమ్మానికి అతికించారు. వారికి భారతీయ జనతా పార్టీ తెచ్చిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పర్చూరు శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం ఎల్ సుబ్రహ్మణ్యం శర్మ, అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జ్ జాగర్లమూడి యలమందరావు, బీజేపీ నాయకులు గోపిరెడ్డి ,సాయిబాబు , మస్తాన్ వలి , రమేష్ తదితరులు పాల్గొన్నారు .



## కూటమితోనే నేతన్నకు భరోసా: శివప్రసాద్

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: చేనేత కుటుంబాలు అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వం తోనే సాధ్యం అని అనగాని శివప్రసాద్ అన్నారు. చేనేత కుటుంబాలకు బియ్యం, కందిపప్పు, పామాయిల్, పంచదార, ఉల్లిపాయలు, బంగాళదుంపలు కూటమి ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా ఉచితంగా ఇచ్చింది. బుధవారం మండలంలోని రాజోలు, కనగాల గ్రామాలలో పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ పాల్గొని చేనేత కార్మికులకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాతా ఏడుకొండలు, గ్రామ పార్టీ అధ్యక్షులు బట్టు స్వామి, కన్నయ్య మాస్టర్, రమేష్, క్లస్టర్ ఇంచార్జ్ ఉయ్యూరు శివకృష్ణ, మాచర్ల శీను, గ్రామ పార్టీ అధ్యక్షులు రాము తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రసన్నాంజనేయానికి లక్ష తమలపాకుల పూజ





అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం నందు బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామి వారికి లక్ష తమలపాకులు పూజ కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది. తెనాలి మండలం కొల్లూరుకు చెందిన సమ్మెట వెంకట సాయి శ్రీహర్ష, విమలాదేవి దంపతులు ఆలయంలో గుడి చుట్టూ మేళతాళాలతో ప్రదక్షణ చేసి తమలపాకు పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కనులవిందుగా ఉండేటట్లు భక్తులు కూడా అధిక సంఖ్యలో వచ్చినారు. అధిక సంఖ్యలో భక్తులు దేవస్థానం చుట్టూ దీపాలు వెలిగించి కార్తీక పౌర్ణమి మాస పూజలు చేశారు. ఈ పూజ అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. దాతలకు అన్నదాన సత్రంలో భోజనం ఏర్పాటు చేశారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ పాలకమండలి అధ్యక్షులు మరియు పాలకమండలి సభ్యు లు కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు చూసుకున్నారు.



## గౌడ కులవృత్తిని అవహేళన చేసిన కృష్ణప్రసాద్ క్షమాపణ చెప్పాలి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మీతాతలు కళ్ళు గీసుకుని బతుకుతారని వైఎస్ఆర్సిపి మాజీ మంత్రి జోగి రమేష్ పై కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ వేమూరు నియోజకవర్గం భట్టిప్రోలు గ్రామంలో గౌడ సామాజిక వర్గం వారు బుధవారం నిరసన చేపట్టారు. తొలుత భట్టిప్రోలు రైలు గేటు సమీపంలో నున్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ,గౌడ కులాన్ని కించపరిచేలా వసంత కృష్ణప్రసాద్ వ్యాఖ్యలు దుర్మార్గమన్నారు,వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.కృష్ణ ప్రసాద్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక భట్టిప్రోలు పోలీస్ స్టేషనులో ఎస్ ఐ శివయ్య కి ఫిర్యాదును చేశారు. కూటమి ప్రభుత్వా వైఫల్యాలను ప్రజలు బాగా గమనిస్తున్నారని రానున్న రోజుల్లో ప్రజలే మీకు బుద్ధి చెబుతారని అన్నారు.కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో గౌడ సామాజిక వర్గానికి చెందినవారు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో కార్తీక దీప సమారాధన



చుండూరు(భట్టి ప్రోలు)మేజర్ న్యూస్: చుండూరు మండల పరిధిలోని దండి పాలెం అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం కార్తీక దీప సమారాధన కార్యక్రమాలను సూపర్వైజర్ శకుంతల ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన తల్లుల సమావేశంలో సూపర్వైజర్ శకుంతల కార్తీక దీప సమారాధన విశిష్టతను వివరించారు. అనంతరం జరిగిన ఈసీసీఈడే కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలోని పిల్లల చేత ఆట పాటలు గేయాలను పాడించారు. అంకెలతో ఆటలు అంకెలతో కూడిన గేయాలను చెప్పించడం, మార్కెట్లో కూరగాయలు కొంటున్నట్లుగా తది తర అంశాల పై పిల్లలు చేసిన అభినయ అభినయాలు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. పిల్లలకు ఉబకాయం నివారణ కు పలు సూచనలు అందించారు.పిల్లలకు నూనె పదార్థాలు ఎక్కువగా వాడరాదు అన్నారు. తరచుగా వేపుడు,మిఠాయి పదార్థాలు ను తినకుండా చూడాలన్నారు. కొంచెంనూనె కొంచెం చక్కెర ఆరోగ్యమే అచ్చమైన ఆభరణం అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త లు హైమావతి, అనూష, వెంకటేశ్వరమ్మ, భ్రమరాంబ, మహాలక్ష్మి, చెంచులక్ష్మి, శాంతకుమారి, నాగేంద్రమ్మ,శివలక్ష్మి,మల్లేశ్వరి ,తల్లులు పాల్గొన్నారు.

# కళా రంగానికి రారాజు బండారు రామారావు

## – 49వ వర్ధంతి సభలో శ్రీరామ నాట్యమండలి అధ్యక్షులు శ్రీపతి ప్రకాశం –

ఒంగోలు, మేజర్‌న్యూస్ : స్వర్గీయ బండారు రామారావు 49వ వర్ధంతి సందర్భంగా నెల్లూరు బస్టాండు వద్దగల స్థానిక మున్సిపల్ గ్రౌండ్స్ ఆవరణలో గల బండారు రామారావు విగ్రహానికి శ్రీరామ నాట్యమండలి అధ్యక్షులు రాష్ట్ర పీసీసీ ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ సత్య హరిచంద్ర డ్రామా రాష్ట్రంలోనే కాక దేశంలోనే పలు రాష్ట్రాలకు సుపరిచితం చేసిన నటుడు బండారు రామారావు అని బండారు రామారావు గాత్రం నటన నాటికి నేటికి ఎప్పటికీ ప్రజలలో నిలిచిపోతుందన్నారు. కాంస్య విగ్రహం మాజీ శాసనసభ్యులు వేమా ఎల్లయ్య తనయుడు జడ్పిటిసి సభ్యులువేమ



శ్రీనివాసరావు నేతృత్వంలో ఏర్పాటు చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ నాట్యమండలి ప్రధాన కార్యదర్శి యాదాల రాజశేఖర్, తెలుగుదేశంజిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఎద్దు శశికాంత్ భూషణ్, బండారు రామారావు అన్న కుమారుడు బండారు ఆనందరావు, కొండేపి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీపతి సతీష్, పిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ కండే శ్రీనివాసరావు, నాట్య మండలి జాయింట్ సెక్రెటరీ ఉలిచి బాబురావు, నాట్యమండలి ప్రధాన కార్యదర్శి కరుణాకర్, కళాకారుడు పెడసల మల్లికార్జునరావు, కనుమల రాఘవులు, మాజీ కౌన్సిలర్ కట్టా సుధాకర్, యాదాల బుజ్జి, మేడిద రవి రాజారావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం బండారు రామారావు చరిత్ర పుస్తక రూపంలో ఆవిష్కరించారు.

# ఆరోగ్య సేవలకు చేయూత

## కరవాది ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులకు స్టెతస్ స్కోప్‌లు అందజేత

ఒంగోలు, మేజర్‌న్యూస్: కరవది ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న 12 మంది మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్‌కు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు స్టెతస్ స్కోప్‌లను పంపిణీ చేశారు. ఇంజనీర్ టిక్షాస్ అత్తిపట్ల అశోక్ కుమార్ చౌదరి సహకారంతో వైద్య సిబ్బందికి అందజేశారు. ఈ స్టెతస్ స్కోపులు విలేజ్ హెల్త్‌క్లినిక్స్‌లో వైద్యసేవలకు



ఉపయోగించుకోవాలని డిఎంహెచ్‌వో కోరారు. ఏ.అశోక్ కుమార్ చౌదరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం. సువర్ణరాజు, డాక్టర్ ఎం. సుందర్ ప్రసాద్, జిల్లా ఆరోగ్య విసతఱ, మీడియా అధికారి బెల్లం నరసింహారావు, 104 సర్వీసెస్ జిల్లా మేనేజర్ ఎస్‌కె జిలాని, తదితరులు ఉన్నారు.

# మూఢనమ్మకాలు అంధ విశ్వాసాలకు వ్యతిరేకంగా పోరాడాలి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం చీమకుర్తిలోని బాలికల గురుకుల పాఠశాల నందు జరిగిన మండలస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రం విడుదల సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ జవహర్ మాట్లాడుతూ విద్యార్థులు మూఢ నమ్మకాలు అంద విశ్వాసాలకు వ్యతిరేకంగా పోరాడాలని, అలాగే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని ప్రజలను చైతన్యవంతం చేయాలని అన్నారు. జన విజ్ఞాన వేదిక గత 30 సంవత్సరాల పైగా తెలుగు రాష్ట్రాల్లో ప్రజలను చైతన్యవంతం చేస్తూ మూఢ నమ్మకాలపై ఉద్యమిస్తుందని అన్నారు. జెవివి చీమకుర్తి మండలశాఖ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు కార్యదర్శి చలువాది రమేష్ ట్రెజరర్ బి ఆంజనేయులు ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. మండలం లోని అన్ని



ప్రభుత్వ ప్రైవేటు హైస్కూల్ విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఎంఈఓ డివిఎల్ నరసింహారావు విద్యార్థులకు సైన్స్ దృక్పథం పట్ల సందేశాన్ని ఇచ్చారు. ప్రథమ ద్వితీయ తృతీయస్థానాల్లో నిలిచిన విద్యార్థులకు డాక్టర్ జవహర్ నగదు బహుమతులు అందజేశారు. వీటితో పాటు ప్రథమస్థానంలో నిలిచిన టీములకు ప్రముఖ పారిశ్రామికవేత్త చలువాది బద్రీనాథ్ గోడ గడియారాలు సమకూర్చగా, ద్వితీయ స్థానంలో నిలచిన వారికి గెలాక్సీ క్లబ్ అధ్యక్షులు కొండవీటి ఏడుకొండలు చేతి గడియారాలు, తృతీయ స్థానంలో నిలిచిన టీములకు పల్లపోతు శంకర్ లంచ్ బాక్సులు బహుమతులుగా అందజేశారు. అనంతరం పాల్గొన్న విద్యార్థులందరికీ లయన్స్ క్లబ్ పూర్వఅధ్యక్షులు నూనె హేమ సుందరం జ్యూట్ బ్యాగులు,నూనె వంశీకృష్ణ జామెంట్రీ బాక్సులు, ఆలపాటి నరసింహారావు, రైటింగ్ ప్యాడ్స్ పెన్నులు, తాళ్లూరి చలపతి, లాంగ్ నోట్ బుక్స్, నేరెళ్ల సుబ్రహ్మణ్యం, సైన్స్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చలువాది పార్థసారథి, జేవీవీ పూర్వ అధ్యక్షులు అంబటి వీరారెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ ఫ్లొరెన్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## బండ్లమూడిని సందర్శించిన ఆర్డీఓ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: కలెక్టరు ఆదేశముల మేరకు చీమకుర్తి మండలంలోని బండ్లమూడి గ్రామములో నవంబర్ 3న గొడవలు జరిగిన నేపధ్యంలో గాయపడిన బాధిత కుటుంబాలను ఒంగోలు రెవిన్యూ డివిజనల్ అధికారి కె.లక్ష్మిప్రసన్న బుధవారం బండ్లమూడి ఎస్సీ కాలనీ లోని బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం కంట్లం ఏసుదాసుకి చెందిన సవుకు చెట్లను డివిజనల్ ఫారెస్ట్ అధికారి ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరక్టర్, అగ్రికల్చర్ జాయింట్ డైరక్టర్, చీమకుర్తి తహసీల్దారుతో కలిసి భూమి మీద పరిశీలించి ఎంత మేరకు పంట నష్టం జరిగిందో అంచనా వేయవలసినదిగా అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.






## మాదాలవారిపాలెం, ఓబులక్కపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని మాదాలవారి పాలెం , ఓబులక్కపల్లి గ్రామాలలో వ్యవసాయశాఖ అధికారులు బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి దేవి రెడ్డి శ్రీనివాసరెడ్డి ఆయా గ్రామాల్లో రైతులు సాగుచేసిన అలసంద, కంది పంటలను పరిశీలించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రమణి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## శివనామస్మరణతో మారుమోగిన శైవాలయాలు

సంతమాగులూరు మేజర్‌న్యూస్: కార్తీకపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం మండలంలోని సైవాలయాలు శివనామస్మరణతో మారుమూలగాయి మండలంలోని సంతమాగులూరు ఏల్చూరు కొప్పరం వెల్లలచెరువు కొమ్మలపాడు కుందుర్రు గ్రామాలలో వేకువజామున నాలుగు గంటల నుండి భక్తుడు దేవాలయాలకు విచ్చేసి ప్రత్యేకపూజలు అభిషేకాలు నిర్వహించుకున్నారు. కుందుర్రులోని భ్రమరాంబ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు లలితా సహస్రనామ కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు అర్చక స్వామి రావిపాటి శేషగిరి శర్మ తెలిపారు.

## నిర్మ మహేశ్వరస్వామి ఆలయంలో వరికుంట్ల అనిల్ దంపతులు ప్రత్యేక పూజలు



పొదిలి, మేజర్‌న్యూస్:కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం స్థానిక నిర్మామహేశ్వర స్వామి ఆలయంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, సురేఖ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్మా మహేశ్వరుని ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని వరికుంట్ల అనిల్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, ఆలయ కమిటీ సభ్యులు వరికుంట్ల అనిల్, సురేఖ దంపతులకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి పట్టు వస్త్రాలు సమర్పించి ఘనంగా సత్కరించారు.

## వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు

పొదిలి, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు బుధవారం దొనకొండ క్రాస్ రోడ్డు జంక్షన్ వద్ద ఎస్ఐ వి.వేమన తమ సిబ్బందితో చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి ప్రైవేట్ ట్రావెల్ బస్సులు, లారీలు, ట్రాక్టర్లను



తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు లైసెన్స్ మరియు వాహన పత్రాలను కలిగి ఉన్నాయో లేదో పరిశీలించారు. సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


# అద్దంకి పురపాలక సంఘం

**Short Tender Notice**

| S. No. | Tender Notice No | Name of the Work |
| --- | --- | --- |
| 1. | 16/2025-26/ E1, Dt: 05.11.2025 | అద్దంకి పురపాలక సంఘము నందు టౌన్ హాల్ నిర్మాణము చేయడానికి, సమగ్రంగా శాస్త్రీయంగా తయారు చేసిన Detailed Project Report (DPR), Drawing and Designs తయారు చేయుటకు 3rd party consultancy వారి నుండి టెండర్లు ఆహ్వానించడమైనది. |

1. టెండరు షెడ్యూల్స్ మరియు ధరావత్తు చెల్లించుటకు ఆఖరు తేది. 11-11-2025 సాయంత్రం గం. 4.00ల వరకు
2. టెండర్ షెడ్యూల్స్ జారీ చేయు ఆఖరు తేది. 12-11-2025 మధ్యాహ్నం గం. 12.00 ల వరకు
3. టెండర్ దాఖలకు ఆఖరు తేది. 12-11-2025 సా॥ 4.00ల వరకు
4. టెండర్లు తెరుచుటకు, పరిశీలించుటకు నిర్ణయించిన తేది. 12-11-2025 సమయము సా॥ 4.30 ని॥లకు
5. షెడ్యూల్ ఖరీదు - రూ. 5,000/-

వివరములకు : 7331143660

సం// కమీషనరు
అద్దంకి పురపాలక సంఘము

# సూర్యలంక బీచ్‌ను పర్యాటక రంగంగా అభివృద్ధి చేస్తాం: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ బాపట్ల జిల్లా సూర్యలంక బీచ్ ను ఒక మంచి పర్యాటక బీచ్ గా తీర్చిదిద్దాలని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. బుధవారం, సూర్యలంక బీచ్ పరిసర ప్రాంతాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంధా తుఫాన్ కారణంగా సూర్యలంక బీచ్ లో గుంటలు పడి, లోతు ఎక్కువగా ఉన్నందున పర్యాటకులను బీచ్ సందర్శనకు నిషేధించినందున, కార్తీక మాసం సందర్భంగా ప్రజల సముద్ర స్నానాల నిమిత్తం బీచ్ సందర్శనకు అనుమతి, ప్రస్తుత పరిస్థితుల పై ఆయన అధికారులను ఆరా తీశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మారినందున, ఇవే పరిస్థితుల కొనసాగితే రెండు రోజుల్లో బీచ్ లో ఏర్పడిన గుంతలు పూడిపోయి యదాస్థితికి వస్తుందని అధికారులు కలెక్టర్ కు వివరించారు.సూర్యలంక బీచ్ ను సర్వాంగ సుందరంగా ఉంచేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అన్నారు.సూర్యలంక బీచ్ లో గస్తీ కొరకు పర్యాటక మిత్ర సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఆ సిబ్బందిని గుర్తించేందుకు యూనిఫామ్ ఇవ్వాలని, వారు మాట్లాడుకునేందుకు వాకి టాకీలు అందించాలని ఆయన అన్నారు. సూర్యలంక బీచ్ లో వివిధ శాఖలు నిర్వహించే పనులను నిర్ణయించాలని, బీచ్ ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. సూర్యలంక బీచ్ లో ఉన్నటువంటి విద్యుత్ స్తంభాలకు సీసీ కెమెరాలు, పిఏ పరికరములు, లైట్లు ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాలను సూర్యలంక స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు లింక్ చేయాలని, స్తంభాలకు ఏర్పరిచిన పరికరములు ఎల్లవేళలా పని చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, బాపట్ల టౌన్ డిఎస్పి రామాంజనేయులు, బాపట్ల తహసిల్దార్ సలీమా, సూర్యలంక స్టేషన్ హౌస్ ఆఫీసర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# శివనామ స్మరణతో మార్మోగిన 1116 శివలింగాల దేవాలయం



టంగుటూరు, మేజర్‌న్యూస్: టంగుటూరు మండలం జమ్ములపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న 1116 శివలింగాల దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని 1116 శివలింగాలను దర్శించుకుని శివనామ స్మరణంతో భక్తితో పరవశించిపోయారు. కార్తీక మాసం సందర్భంగా శివ భక్తులు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి తెల్లవారు ఉదయం నుండే భారీ సంఖ్యలో1116 శివలింగాల దేవాలయని దర్శించి శివలింగాలను తాగుతూ శివనామ స్మరణతో భక్తితో పరవశించిపోయారు. కార్తీక మాసంలో మహాశివునికు ఉపవాసం ఉండి ప్రత్యేక పూజలు నిర్వహిస్తే ఆ పరమశివుని మహాకటాక్షం తమ కుటుంబాలు మీద ఉంటుందని, అలాగే మహిళలు దీర్ఘ సుమంగళి కలిగి ఉంటారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ క్రమంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రతి యేటా 1116 శివలింగాల దేవాలయంలో భక్తులు శ్రీ పంచముఖేశ్వర స్వామి వారికి రుద్రాభిషేకం, అభిషేకం, దీపార్చన, కార్యక్రమాలతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు శివుని కరుణా కటాక్షం పొందుకుంటారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో 1116 శివలింగాలను దర్శించుకుని ఆధ్యాత్మికంగా భక్తి పరవశంతో పులకించిపోయారు. ఈ సందర్భంగా దేవాలయంలో భక్తులకు పలు సాంస్కృత కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దేవాలయ నిర్వాహకులు పాదర్తి వీరబ్రహ్మయ్య తగిన ఏర్పాట్లు చేశారు.







# గిరిప్రదక్షిణలో భారీ సంఖ్యలో భక్తులు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: కార్తీక మాసంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ పార్వతిసమేత త్రిపురాంతకేశ్వర స్వామి వార్లను దర్శించుకున్న భక్తులు స్వామివారి కొండ చుట్టూ శివనామస్మరణతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గిరిప్రదక్షిణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గిరి ప్రదక్షిణ చేశారు. ఈ కార్యక్రమం ప్రతి మాసంలో పౌర్ణమి రోజున స్వామివారి ఆలయం చుట్టూ కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ చేశారు. ఈ కార్యక్రమాన్ని తమిళనాడులోని అరుణాచలంలో చేస్తున్న విధంగా త్రిపురాంతక క్షేత్రంలో కూడా చేయడం ఎంతో ఆనందంగా ఉందని భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# భైరవకోనలో అఘోరీల రుద్రాభిషేకం



సిఎస్‌పురం, మేజర్ న్యూస్: కార్తీకపౌర్ణమి సందర్భంగా భైరవకోనలో నాగసాధువులు(అఘోరీల) ఆధ్వర్యంలో శివలింగానికి మహారుద్రాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా భారీగా తరలివచ్చిన భక్తులు రుద్రాభిషేకం తిలకించి అనంతరం నాగసాధువులచే ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా త్రిపురబాలానంద స్వామీజీ ఆధ్వర్యంలో నాగసాధువులు శ్రీత్రిముఖ దుర్గఅమ్మవారు కాలభైరవేశ్వరస్వామి నగరేశ్వరస్వామిలను దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన మండపం నందు శివలింగాన్ని నెలకొల్పి వేదమంత్రాల మధ్య మహారుద్రాభిషేకం నిర్వహించి విభూది అందజేశారు.

# కార్తీక పౌర్ణమికి లక్ష వత్తులు పూజ





రేపల్లె, మేజర్‌న్యూస్: ఇసుకపల్లి గ్రామములో వేంచేసి యున్న శ్రీ భ్రమరాంబ సమేత చెన్న మల్లేశ్వర స్వామి వారి దేవస్థానము నందు 15వ రోజు కార్తీకమాసాము బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ దేవాలయ ప్రాంగణంలో లక్ష వత్తులు వెలిగించినారు ఈ సందర్భంగా పవన్ కుమార్ శర్మ శివప్రసాద్ చే పూజా కార్యక్రమం చేయించినారు. తదనంతరముస్వామివారి అమ్మవారి కి కుంకుమార్చన అయ్యావారి అభిషేకము దర్శనము గావించినారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి వెంకటప్ప లాచార్యులు వారికి స్వామివారి శేష వస్త్రమును సమర్పించినారు. అర్చక స్వాములు స్వామివారి తీర్థ ప్రసాదములు భక్తులకు అందచేశారు.



## అన్నదాన వితరణ ప్రారంభోత్సవంలో క్రిష్ణ కిశోర్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వరస్వామి, అయ్యప్ప స్వామి దేవస్థానం నందు అన్నదాన వితరణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి పాల్గొన్నారు దేవస్థాన కమిటీ వారు మేళతాలలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. అయ్యప్ప మాలస్వాములకు స్వయంగా బోజనాలను వడ్డించారు. అనంతరం ఆలయ కమిటీవారు క్రిష్ణ కిశోర్‌ని శాలువా పూలమాలతో ఘన ంగా సన్మానించారు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల , పట్టణ నాయకులు దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు, పలువురు ప్రముఖులు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఘనంగా కార్తీక పౌర్ణమి పూజలు

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బేస్తవారిపేటలో బుధవారం కార్తీక పౌర్ణమి పండగ సందర్భంగా తను హిందూ దేవాలయాలు భక్తులతో నిండి, మహిళలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. బేస్తవారిపేటలోని చిన్న కంభం వెళ్లే దారిలో వెలసిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కాశీ చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానంలో పూజారి నరేష్ శర్మ ఆధ్వర్యంలో కార్తీక మాస పౌర్ణమి సందర్భంగా స్వామివారికి అమ్మవారికి ఉదయం అభిషేకాలు, కుంకుమ పూజ అనంతరం సామూహిక శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కథను మనసారా విని భక్తితో దేవుని స్మరిం చుకుంటూ ఈ మహోత్సవాన్ని ఘనవిజయంగా జరిపించారు. అనంతరం భక్తులకు నైవేద్యం అల్పాహారం అందించారు.



## భైరవకోనలో ప్రముఖుల పూజలు

సీఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రం భైరవకోనలో కార్తీకపౌర్ణమి సందర్భంగా బుధవారం మండలానికి చెందిన పలువురు ప్రముఖులు నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శ్రీత్రిముఖ దుర్గభర్గులేశ్వరస్వామి కాలభైరవేశ్వరస్వామి నగరేశ్వరస్వామిలను అదేవిధంగా ప్రత్యేకంగా అలంకరించిన మండపం నందు త్రిముఖదుర్గ అమ్మవారి విగ్రహాన్ని దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి.వంశీకృష్ణారెడ్డి, నిర్వాహకులు (ఛైర్మన్) ముప్పాళ్ల శ్యామసుందరరాజు ఆధ్వర్యంలో అర్చకుల బృందం ప్రముఖులను నాయకులను దేవస్థానం శేషవస్త్రం తో సత్కరించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండ లానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.







# త్రిపురాంతకం ఉభయ దేవాలయాల్లో కార్తీక పౌర్ణమి శోభ

## శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ప్రపంచంలోనే రాతి శిలా శ్రీ చక్రంపై పురాతన రాక్షస శివ భక్తులు నిర్మించిన ఏకైక శివాలయం శ్రీ పార్వతీ సమేత స్వామి శ్రీమత్ బాలా త్రిపురసుందరిదేవి అమ్మవారి ఆలయాలు గలత్రిపురాంతకం క్షేత్రం కార్తిక మాసంలో పౌర్ణమి రోజున ప్రత్యేకత సంతరించు కుంది జిల్లాలోని నలుమూలల నుండి కార్తిక పౌర్ణమి రోజున త్రిపురాంతకం క్షేత్రంలో దీపా రాధన చేసి స్వామి అమ్మవార్లను భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి దర్శించుకుంటే కోరుకున్న భక్తులకు కొంగుబంగారమై ఉంటుందని అనాది నుండి చరిత్ర చెబుతుంది. ఈ సందర్భంగా కార్తీక మాసంలో కార్తీక పౌర్ణమి కి కుటుంబ సమేతంగా వచ్చి భక్తి శ్రద్ధలతో ఆలయ ప్రాంగణంలో ముగ్గులు వేసి ఆవు నెయ్యి పోసిన ప్రమిదల్లో ఉసిరికాయపై 365వత్తులు వెలిగిస్తే సమస్త కుటుంబ సమస్యలన్నీ నివారణ అయిపోతాయని ప్రగాఢమైన నమ్మకంతో బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శివనామస్మరణతో ఆలయ మంతా కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి అనిల్ కుమార్ దేవస్థానం పాలకమండలి చైర్మన్ ఇమ్మడిశెట్టి వెంకట సుబ్బారావు పాలక మండలి సభ్యులు దేవస్థానం సిబ్బంది వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశారు శ్రీ బాలా త్రిపురసుందరి సుందరి దేవిఅమ్మవారి ఆలయం లో భక్తులు ప్రత్యేక కుంకుమార్చన చేసి దర్శించు కున్నారు పూజలు నిర్వహించిన భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు ధూపాటిపాలంక శర్మ తీర్థప్రసా దాలు అందించి ఆశీర్వదించారు. అదేవిధంగా శ్రీ త్రిపురాంబ త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయాల్లో స్వామివారిలను దర్శించి వచ్చిన భక్తులకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి దర్శించుకున్న వారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వం నారా యణశర్మ తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు 365 రోజుల్లో శివరాధన చేయడం ఒక విధమైతే కార్తీక మాసంలో కార్తీకపౌర్ణమి రోజున నియ మాలతో శివాలయంలో దీపారాధన చేస్తే సమస్త దోషములు పోయి కుటుంబమంతా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతామని ఆశాభావంతో భక్తులు వచ్చి దర్శించుకున్నారు. వీరికి ఆలయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రిపురాంతకం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.అస్సాన్ దొనకొండ త్రిపురాంతకం ఎస్సైలు త్యాగరాజు. శివ బసవరాజు పోలీస్ సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు లేకుండా భక్తులకు భద్రత ఏర్పాట్లు నిర్వహించారు వాహనాల రాకపోకలు కూడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ సమస్య లేకుండా సీఐ అస్సాన్ పర్యవేక్షణలో భద్రత ఏర్పాటు నిర్వహించారు. త్రిపురాంతకం క్షేత్రంలోని చామర గణపతి వద్ద అపరాధేశ్వర స్వామి వద్ద కాలభైరవ స్వామి వద్ద ప్రత్యేకంగా భక్తులు దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా దేవాలయ కార్య నిర్వహణ అధికారి అనిల్ కుమార్ చూపునుండెంట్ సత్యనారాయణ ఎమ్మార్వో కృష్ణమోహన్ ఎంపీడీవో రాజకుమార్ సచివాలయ సిబ్బంది వచ్చిన భక్తులకు సహకరించే విధంగా పై అధికారులు చర్యలు తీసు కున్నారు. కార్తిక మాసంలో కార్తీక వనభోజనాలు నిర్వహించుకునేందుకు అన్ని సామాజిక వర్గాలకు చెందిన అన్నదాన సత్రాల్లో అన్నదాన కార్యక్రమాలు వనభోజన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి ఈ పౌర్ణమి సందర్భంగా సుదూర ప్రాంతాల నుండి ఉభ య దేవాలయాలను దర్శించుకున్న భక్తులకు అన్న ప్రసాదం ఆయా సత్రాల వారు ఏర్పాటు చేయడంతో త్రిపురాంతకంలో కార్తీక శోభ నిండుగా కళకళలాడుతూ భక్తులతో కిటకిటలా డింది ఈ విధంగా జరగడం వల్ల అందరిలోనూ సంతోషం వెల్లి విరిసింది.

# సెషన్స్ జడ్జెస్ కోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా శ్రీకాంత్

## జిల్లా కలెక్టర్ రాజాబాబును కలిసి పుష్పగుచ్ఛం అందజేత



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జెస్ కోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులైన జి.శ్రీకాంత్ బుధ వారం ప్రకాశం భవనంలో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబును మర్యాదపూ ర్వకంగా కలిశారు. ప్రభుత్వం తరపున సివిల్ కేసులకు ఆయన కోర్టులో ప్రాతినిధ్యం వహిస్తారు. ఆయన మూడేళ్ల పాటు లేదా సర్వీస్ నుంచి ప్రభుత్వం తొలగించే వరకు (ఏది ముందుగా జరిగినా ) ప్రభుత్వ న్యాయవాదిగా కొనసాగుతారు.

# తీరంలో భక్తులు పుణ్యస్నానాలు

## ఏర్పాట్లను పరిశీలించిన జేసి గోపాలకృష్ణ



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: కార్తీకపౌర్ణమి సందర్భంగా కొత్తపట్నం సముద్ర తీరంలో ప్రజలు పుణ్యస్నానాలు ఆచరించేందుకు అధికారులు చేసిన ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ బుధవారం పరిశీలించారు. సముద్రస్నానాలకు వచ్చిన ప్రజలతోనూ ఆయన మాట్లాడారు. సంప్రదాయ బద్ధంగా పుణ్యస్నానాలు ఆచరించాలని వారికి సూచించారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన చెప్పారు. వివిధ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు. అధికారుల సూచనలు పాటిస్తూ సహకరించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన వెంట మండల స్పెషల్ ఆఫీసర్ అయిన డిఆర్డిఏ పిడి నారాయణ, తహసిల్దార్ శాంతి, మెరైన్ పోలీసులు, ఇతర అధికారులు ఉన్నారు.

# మహిళా లోకానికి స్ఫూర్తి భువనేశ్వరి




దర్శి, మేజర్‌న్యూస్: బసవతారకం క్యాన్సర్ హాస్పటల్, ఎన్టీఆర్ విద్యా ట్రస్ట్, పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వ హించ దంతోపాటు వెంక టేశ్వర స్వామి సమర్థ వంతంగా ముందుకు నడుపుతున్న రాష్ట్రం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి నారీలోకానికి ఆదర్శమని దర్శి నియో జకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. లండన్ వేదికగా ఇన్స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థచే గత నాలుగు దశాబ్దాలుగా ఆపన్నులకు విశిష్ట సేవలందిస్తున్నందుకుగాను డిస్టింగ్విష్ ఫెలోషిప్ అవార్డును, హెరిటేజ్ సంస్థను సమర్థవంతంగా ముందుకు నడుపుతున్నందుకుగాను ఎక్సలెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్ విభాగంలో గోల్డెన్ పీకాక్ అవార్డును అందుకుంటున్న హెరిటేజ్ అధి నేత నారా భువనేశ్వరికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భువనేశ్వరి మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డాక్టర్ లక్ష్మి ఆకాంక్షించారు.





# కార్తీక పౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే కందుల దంపతులు

పొదిలి, మేజర్‌న్యూస్:

కార్తీకపౌర్ణమి సందర్భంగా బుధవారం రాత్రి దక్షిణ కాశీగా పేరుగాంచిన స్థానిక నిర్మామహేశ్వర స్వామి ఆలయంలో నిర్వ హించిన కార్తీకదీపం కార్యక్రమంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆయన సతీమణి కందుల వసంత లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల దంపతులను ఆలయ కమిటీ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం కందుల ప్రారంభించారు. కార్యక్రమం లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్,రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ కాటూరి చినబాబు,మండల కన్వీనర్ దోర్నాల అంజిరెడ్డి, తానికొండ వెంకట్రావు, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీనివాసులు, జిల్లా టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, మాజీ ఎంపీటీసీ గునుపూడి మాధవి, ఏం సి డైరెక్టర్ సోమిశెట్టి శ్రీదేవి,యువ నాయకులు షేక్ కాలేశా, తానికొండ వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

# సెంటర్ లైటింగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఏ.కొత్తపల్లి గ్రామంలో జాతీయ రహదారి గ్రామానికి అనుసంధానంగా భైరవకోన వెళ్లే రహదారి నందు హైవేవారు నిర్మించిన సెంటర్ లైటింగ్ ను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బొబ్బూరి రమేష్, డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, సర్పంచ్ ముప్పాళ్ల శ్యామల, యన్.సి.మాలకొండయ్య, తోడేటి గోపి, చెరుకుపల్లె వెంకటరెడ్డి, బత్తుల వెంకటాద్రి, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమి పూజల్లో దామచర్ల సత్య

మద్రిపూడి, మేజర్‌న్యూస్ : మద్రిపూడి మండలం మృధులగురికొండ మీద వేంచేసి ఉన్న మృధులగిరి లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయంలో రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ శ్రీ దామచర్ల సత్య కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ కమిటి దామచర్ల సత్య సాదరంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## వైభవంగా కార్తీక పౌర్ణమి జ్వాలాతోరణం

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని షిరిడి సాయిబాబా దేవస్థానంలో కొలువై ఉన్న శ్రీ భవానీ శంకరస్వామి వారికి కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం రాత్రి జ్వాలాతోరణం, జ్యోతిర్లింగాలింగార్చన వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఏకాదశి రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీమంత్రి వర్యులు ముక్కు కాశి రెడ్డి భవాని శంకరస్వామి వారికి పూజలు నిర్వహించారు. అనంతరం భవాని శంకర స్వామి, అమ్మవారిని విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొని వచ్చి దీపాలు వెలిగించి జ్వాలాతోరణం కన్నులపండువగా నిర్వహించారు. జ్యోతిర్లింగార్చన ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు కొప్పరపు సత్యాలు, సద్గురు సాయి సేవాసమితి అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం దంపతులు జ్వాలాతోరణం నిర్వహించారు. జ్యోతి లింగార్చన పూజలు కార్యదర్శి బాలు ఓబులురెడ్డి, కోశాధికారి ముచ్చర్ల ధర్మారావు దంపతులు నిర్వహించారు. వందలాది మంది మహిళలు పాల్గొని దీప జ్యోతి ప్రజ్వలన చేశారు. దేవస్థానం దీపకాంతులతో ప్రజ్వరిల్లింది. కార్యక్రమంలో దేవస్థానం కమిటీ గౌరవ అధ్యక్షులు కుందురు తిరుపతిరెడ్డి, బోయళ్ళ తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు సింగరాజు మాలకొండేశ్వరరావు, వీసీ రామశాస్త్రి, శ్రీరాం మురళి, కమిటీ సభ్యులు బి నాగేశ్వరరావు, దామిరెడ్డి నాగేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మార్షల్ ఆర్ట్స్‌లో గుడ్‌న్యూస్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఆస్మాకప్ జాతీయస్థాయి కరాటే కుంపు పోటీల్లో మండలంలోని కరేడు ర్యాంపు సమీపంలోని 16వ నెంబర్ జాతీయ రహదారి పక్కనే ఉన్న గుడ్ న్యూస్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ ఫ్రన్సిస్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ,చదువు తోపాటు మార్షల్ ఆర్ట్స్‌లో కూడా ప్రతిభ చూపించినందుకు ఆనందంగా ఉందన్నారు. బాలికల్లో ప్రథమ స్థానం షేక్ జారాఫ్య, ద్వితీయ స్థానంలో పి.వెంకట వరుణ్ తేజ్, శ్యామ్, జోన ధన రాజ్, వీక్షిత, వీహన్,తృతీయ స్థానంలో ధన్విస్ మణికంఠ విజయం సాధించడం పట్ల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ అనిత, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మాస్టర్ సాయి వేణు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## కార్తీక పౌర్ణమి పూజల్లో ఎస్.టి.ఆర్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని విరాంపురం గ్రామంలోని శివాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ ధర్మకర్త డాక్టర్ కనమర్లపూడి మల్లికార్జునరావు దంపతులు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి రజిని దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌టిఆర్ మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరూ ఆయురా రోగ్యాలతో సుఖశాంతులతో ఆనందంగా గడపాలని శివున మొక్కుకున్నాడు. ఈ విరాంపురం మాజీసర్పంచ్ కనమర్లపూడి వెంకటనారాయణ, విరాంపురం తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ఉప్పుటూరి శ్రీను, కనమర్లపూడి శివనారాయణ, కనమర్లపూడి మలయ్య, పద్మనాభ నరసింహ రావు, కనమర్లపూడి సుబ్రహ్మణ్యం, దంపతులు రిటైర్డ్‌టీచర్ పాపజెన్ని వెంకటేశ్వర్లు వెలుగోటి సోనయ్య, నాగులవరం టీడీపీ నాయకులు తుమ్మ వెంకటరత్నం, చీకటి వెంకట సుబ్బయ్య, దేవిరెడ్డి శ్రీనివాస రెడ్డి, బావనేశ్వరి, కార్తీక పోవర్ణమి రోజు పూజలు చేయటం జరిగింది.

# రెండో రోజు విస్తృత తనిఖీలు

**స్కూల్ బస్సులు, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు, లారీలు, వ్యాన్లపై ప్రత్యేక డ్రైవ్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: రెండవ రోజు ప్రకాశం జిల్లావ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో స్కూల్ బస్సులు, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు, లారీలు, వ్యాన్లు ఇతర వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా తొలి రోజు స్పెషల్ డ్రైవ్‌లో మొత్తం 39 టీమ్‌లు ఏర్పాటు చేసి 1,460 వాహనాలను తనిఖీ చేయడం జరిగింది. తనిఖీల్లో 19 వాహనాలపై కేసులు నమోదు చేయగా, సరైన పత్రాలు లేకపోవడం మరియు ఇతర లోపాల కారణంగా 9 వాహనాలను సీజ్ చేయడంతో పాటు రూ.27,500 జరిమానా విధించబడింది. రెండవ రోజు ఉదయం నుండి 39 టీంలతో పోలీసులు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, పత్రాలను పరిశీలించారు. మోటార్ వాహన చట్టం ప్రకారం, ప్రతి వాహనంలో ప్రమాదం సంభవించిన సందర్భంలో అవసరమైన అత్యవసర పరికరాలు ఉన్నాయా లేదా అన్న విషయాన్ని పోలీసులు పూర్తిగా పరిశీలిస్తున్నారు. ఎదైన జరగరాని ఘటన జరిగినప్పుడు అత్యవసర తలుపుల పనితీరు, గాజు బ్రేకర్లు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు వంటివి పని చేస్తున్నాయా లేదా అనేది వాహనాలు వద్దే పోలీసు సిబ్బంది ట్రయల్ వేయడం జరుగుతుంది. అంతేకాకుండా, ప్రమాదాలు సంభవించిన సందర్భాల్లో బస్సు డ్రైవర్లు ప్రజలను ఎలా రక్షించాలి, అత్యవసర పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలనే అంశాలపై పోలీసు సిబ్బంది అవగాహన కల్పించారు. అదేవిధంగా, ప్రమాదాలను నివారించడం మాత్రమే కాకుండా, ప్రమాదం జరిగినప్పుడు లారీ, బస్సు, వ్యాన్ డ్రైవర్లు తాము మరియు ప్రయాణికులు సురక్షితంగా బయటపడే విధానం గురించి నిపుణుల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వాహనం నడిపే ముందు మీ కుటుంబాన్ని గుర్తు చేసుకుని జాగ్రత్తగా డ్రైవ్ చేస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవు అని జిల్లా ఎస్పీ తెలిపారు. ఒక డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ప్రమాదం జరిగితే, ఆ కుటుంబాలు ఎదుర్కొనే బాధను ప్రతి డ్రైవర్ గుర్తు చేసుకుంటే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశమే ఉండదన్నారు. ప్రతి ఒక్కరూ వాహనం నడుపుతున్న సమయంలో సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి, అలా ధరించడం ద్వారా ప్రమాదం సంభవించినప్పుడు ఎయిర్ బ్యాగ్‌లు సకాలంలో తెరుచుకుని ప్రాణాలను రక్షిస్తాయన్నారు. ఇదిలా ఉంటే, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అలాగే అతివేగం, ట్రిపుల్ రైడింగ్ వంటి ప్రమాదకరమైన చర్యలకు పాల్పడరాదని ఆయన హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా లైసెన్స్ పొంది ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడిపి మీరే యమపురికి దారి వెతుకొవద్దని ఎస్పీ అన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రజల, విద్యార్థుల ప్రయాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## శివపార్వతుల దర్శనం కోసం కొండమెట్లపై బారులు తీరిన భక్తులు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: కార్తీక మాసం కార్తీక పౌర్ణమి రోజున త్రిపురాంతక క్షేత్రంలోని శ్రీ పార్వతి సమేత త్రిపురాంతకేశ్వర స్వామివారిని దర్శించుకునేందుకు కొండపై గల మెట్లు ఎక్కుతూ శివ శివ హర హర అంటూ శంభో శంకర మా కోరికలు తీర్చవయ్యా అంటూ పెద్ద పెట్టు న భక్తి భావంతోనినాదాలతో భక్తులు మెట్లు ఎక్కారు కాగా దర్శనం అనంతరం కార్తిక దీపంతో తోరణం కార్యక్రమాన్ని చూసి తరించేందుకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు కార్తీకదీపోత్సవ దీపుతోరణాన్ని దర్శించుకోవడంతోపాటు దీప తోరణం కింద మూడుసార్లు తిరిగితే మంచి జరుగుతుందని అదీపతోరణం కింద భక్తులు శివ శివ హరహర అంటూ శివనామస్మరణతో భక్తులు తోరణాలను తి లకి స్తూ అటు ఇటు ప్రదక్షిణ చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని చూసేందుకు మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లోని భక్తులే కాక సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కూడా ఈ కార్యక్రమానికి హాజరవడం ఎంతో చెప్పుకోలేని విశేషం ఈ దీపతోరణం చూడటం తనకెంతో సంతోషంగా ఉందని భక్తులు ఆనందోత్సాహంతో హర్షం వ్యక్తం చేశారు కాగా ఈ కార్యక్రమాన్ని చూసేందుకు అధిక సంఖ్యలో మహిళలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి దేవస్థానం కార్యనిర్వహణాధికారి అనిల్ కుమార్, దేవస్థానం చైర్మన్ సుబ్బారావు, దేవస్థానం అర్చకులు విశ్వం నారాయణ శర్మలు, దేవస్థానం సిబ్బంది భక్తులకు సహకరించారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**మొదటి పేజీ తరువాయి** తుఫాన్ విపత్తును అధికార యంత్రాంగం మీ ఆదేశానుసారం సమిష్టిగా పనిచేసే ఎలాంటి ప్రాణ నష్టం సంభవించకుండా ఎదుర్కోగలిగారని ప్రసంశించారు. ఎంత పెద్ద తుపాను అయినప్పటికీ అధికారులు ఎప్పటికప్పుడు ఆదేశాలిస్తూ నిరంతరం చేసిన కృషి ఫలితం ఎంతో మేలు చేసిందని కలెక్టర్‌తో అన్నారు. దర్శి ప్రాంతంలో కూడా రెవిన్యూ, మున్సిపల్, ఆర్అండ్‌బి, వ్యవసాయ శాఖ, పంచాయతీరాజ్ మండల సిబ్బంది, పోలీస్ సిబ్బంది సమిష్టిగా 48 గంటలకు కంటిమీద కునుకు లేకుండా పనిచేసినందుకు కలెక్టర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు మండల టీడీపి నాయకులు ఓబుల్‌రెడ్డి, రమేష్‌బాబు, విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

దొనకొండ, మేజర్‌న్యూస్: కార్తీక పౌర్ణమి సందర్భంగా మండలంలోని దేవాలయాలు నాలుగు రోడ్ల కూడలిలోని ఆనంద ఆశ్రమంలో తెల్లవారుజాము నాలుగు గంటల నుండి భక్తులు కార్తీకదీపాలు వెలిగించి కాశి అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేకలు నిర్వహించారు. హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివనామ స్మరణ చేశారు. పూజారి మణిబాబు శర్మ వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు సాయంత్రం 6 గంటలకి జోలాతోరణం భజన కార్యక్రమంలు ఏర్పాటు చేసినట్టు ఆలయ ధర్మకర్త భైరవానంద స్వామి తెలియజేశారు.

## దేవస్థానాలలో ముత్యాల నారాయణరెడ్డి పూజలు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యలూరివారిపల్లె గ్రామ పంచాయతీ ప్రముఖులు, వైసీపీ జిల్లా ప్రధానకార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి కార్తీకపౌర్ణమి సందర్భంగా బుధవారం అయ్యలూరివారిపల్లెలో శ్రీలక్ష్మీగణపతి దేవస్థానం అదేవిధంగా శ్రీదేవి భూదేవి సమేత తిరుమలనాథస్వామి దేవస్థానంలలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అభిషేకం నిర్వహించి అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల నారాయణరెడ్డి, పలువురు అభిమానులు పాల్గొన్నారు.

## స్త్రీశక్తి పథకం అన్ని బస్సులకు వర్తింపజేయాలి: మిరియం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు కల్పించిన ఉచిత బస్సు ప్రయాణం కేవలం 74 శాతం సర్వీసులకు మాత్రమే పరిమితం చేయడం వల్ల ప్రయాణికుల రద్దీ పెరిగి ప్రయాణం నరకప్రాయంగా మారిందని 139బిసి కులాల జెఎసి రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెబ్భైనాలుగు శాతం సర్వీసులకు మాత్రమే అవకాశం ఇవ్వడంతో సామర్ధ్యానికి మించి ప్రయాణికులు ఎక్కవలసి వస్తుందని, ఎక్కడం వల్ల తొక్కిసలాట జరిగి పసిపిల్లలతో పాటు మహిళలకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. తెలంగాణలోని చేవెళ్ళలో జరిగినట్లు మార్గంలో బస్సుకు ఎదైనా ఊహించని ప్రమాదం జరిగితే గాయపడే ప్రయాణికుల సంఖ్యతోపాటు మరణించే ప్రయాణికుల సంఖ్య పెరుగుతుంద ని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే స్త్రీశక్తి పథకం 100శాతం బస్సులకు వర్తింపజేయడంతో పాటు బస్సుల సంఖ్య పెంచి ప్రయాణికుల రద్దీని తగ్గించాలని, ప్రమాదాలకు కారణం అవుతున్న రోడ్లపై ఉన్న గుంతలను తక్షణమే పూడ్చి మహిళల ప్రాణాలు గాలిలో కలసి పోకుండా కాపాడాలని సూచించారు. లేకుంటే జరిగే ప్రతి బస్సు ప్రమాదానికి కూటమి ప్రభుత్వమే బాద్యత వహించాల్సి ఉంటుందని శ్రీనివాసులు తెలిపారు.

## వైద్యశాల ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే కదిరి



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని పామూరు రోడ్డులో డాక్టర్ పెరుగు మురళి కృష్ణ నూతనంగా నిర్మించిన శ్రీ సాయి కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, కనిగిరి మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కనిగిరి పట్టణంలో అధునూతన సౌకర్యాలతో మల్టీ స్పెషాలిటీ వైద్యశాల ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించి వైద్యశాల దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సాయి కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అదినేత మురళి కృష్ణ కదిరి బాబురావుని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, మాజీ పిడిసిసి బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ వై.సరితారెడ్డి, ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు ,వైసీపి నాయకులు షేక్ ఫయాజ్, కౌన్సిలర్ తమ్మనేని సుజాత, డాక్టర్ కృష్ణారెడ్డి, డాక్టర్ రసూల్, పి.అరుణోదర్, మితికాల గురవయ్య ,కదిరి రమణయ్య ,సంగు సుబ్బారెడ్డి, బొట్టు శ్రీను, చిల్లా సాయి, కృష్ణ, మార్తాల రాము ,ముత్యాల ప్రతాప్ ,సయ్యద్ నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## 7 నుంచి రాష్ట్ర స్థాయి షూటింగ్ పోటీలు

**మొదటి పేజీ తరువాయి** కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారికి ఆదేశించడం జరిగింది. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారి షూటింగ్ టోర్నమెంట్ ప్రకాశం జిల్లా నిర్వహిస్తున్న విషయాన్ని కలెక్టర్‌కి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా స్కూల్‌కి ఎం.సెక్రటరీస్ డాక్టర్ చెక్క వెంకటేశ్వర్లు, ఏ.శిరీష కుమారి కూడా డిఈఓతోటి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా, రాష్ట్రాల్లోని ప్రజాప్రతినిధులు, మంత్రి పాల్గొంటారని కలెక్టర్‌కి తెలియజేయడం జరిగింది.

# బగలాముఖి ఆలయంలో కళా చైతన్య ఉద్దీపన



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన శ్రీ బగలాముఖి అమ్మవారి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయాభివృద్ధి కొరకు సమస్త భక్తుల మనోవాంఛలు నెరవేరుట కొరకు అమ్మవారికి ప్రత్యేక కార్యక్రమం క్రింద సర్వకళా చైతన్య ఉద్దీపనకై జరిగినకార్యక్రమం అత్యంత వైభవముగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్రహ్మగా.. అమలాపురం కి సంబంధించిన ప్రముఖ ఆగమ పండితులు బ్రహ్మశ్రీ కొంపెల్ల రఘునాథ శాస్త్రి బృందంఆధ్వర్యంలో దేవస్థానం వేద పండితులు దేవస్థానం పూజారులు సంయుక్తంగా శాస్త్ర ప్రకారముగా ఆచరించారు. తొలుతగా మహాగణపతి ఆరాధన చేసి పంచగవ్యప్రాసన మండపారాధన కలశ ఆవాహనలు చేసి శ్రీ అమ్మవారికి ప్రత్యేకముగా..చక్కటి ఆకుపచ్చటి పవిత్రవస్త్ర అలంకరణ జరిపి పంచామృతాలు పలరసాలు తో అష్టోత్తర శత పూజ నిర్వహించి శ్రీదేవి హెూమం పూర్ణాహుతి జరిపి శ్రీ అమ్మవారి సన్నిధిలో గోపూజ భక్తుల చేత జరిపించి భక్తకోటి కి వేద ఆశీర్వచనం జరిపించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బాపట్ల సీనియర్ సివిల్ జడ్జి పవన్ కుమార్ దంపతులు చందోలు స్టేషన్ హౌస్ ఆఫీసర్ మల్రి శివకుమార్, ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ కలకోట చక్రధర రెడ్డి దంపతులు, సభ్యులు వక్కలగడ్డ ప్రసాదు, చోడగుడి రాంబాబు ఆలయ పూజారులు కుంచాల నరసారెడ్డి,పిట్టు బల్లారెడ్డి, దొంత బోయిన బల్లారెడ్డి, పిట్టు సోమిరెడ్డి, పిట్టు వెంకట కృష్ణారెడ్డి, దొంతిబోయిన భానుచంద్ర రెడ్డి శ్రీ లింగవద్భువ స్వామి దేవస్థానం చైర్మన్ పరిమి సాయి బాబు పాల్గొన్నారనిఆలయ ఈవోజి. నరసింహమూర్తి తెలిపారు.



## సముద్ర తీరాలకు సెలవులు

బాపట్ల, మేజర్‌న్యూస్: కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం సూర్యలంక సముద్రతీరం మౌనంగా కనిపిస్తుంది.సహజంగా కార్తీక పౌర్ణమి నాడు కొన్ని వేల భక్తులు, పర్యాటకులు ఈపాటికే తీరంలో కార్తీక స్నానాలు ఆచరించి సముద్రుడుకి ప్రత్యేక పూజలు చేసేవారు.అనివార్య కారణాల రీత్యా సముద్ర తీరాలకు అధికారులు సెలవలు ప్రకటించారు.అయినప్పటికీ పూర్తి స్థాయిలో సమాచారం అందుకోలేని భక్తులు తీరంకు పయనమయ్యారు. సూర్యలంక దారిలోని బిడ్జి వద్ద పోలీసులు ఆపివేసి వెనక్కి పంపిస్తున్నారు.భక్తులకు సముద్ర తీరంలో ఉన్న పరిస్థితులను వివరించడంతో భక్తులు వెనక్కి తిరిగి వచ్చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితి ఎప్పుడు రాలేదని భక్తులు మాట్లాడుకుంటున్నారు.



## వ్యాధి నిరోధక టీకాలు చేయించాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: పిల్లలకు చిన్నప్పటి నుంచే వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వాలని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అన్నారు.కర్లపాలెం మండలం దమ్మన్నవారిపాలెం సచివాలయంను,ఆయుష్ మాన్ ఆరోగ్య మందిర్ ,అంగన్వాడీ కేంద్రంను సందర్శించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ వైద్యులు సూచించిన సమయాలలో వ్యాక్సిన్ చేయించడం వల్ల ప్రాణాంతక మైన వ్యాధులు రాకుండా ఉంటాయన్నారు. డిప్యూటీ ఎంపీడీఓ ఐనంపూడి శ్రీనివాసరావు, కార్యదర్శి శమి, మహిళా పోలీస్ శారద, పంచాయతీ సిబ్బంది, ఆశా అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఫార్మసి మెదటి సంవత్సర పరిచయ కార్యక్రమం




వేటపాలెం,మేజర్‌న్యూస్: సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసి, చీరాలలో బి. ఫార్మసి మొదటి సంవత్సరములో చేరిన నూతన విద్యార్థులకు పరిచయ కార్యక్రమము నిర్వహించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భముగా కళాశాల ప్రిన్సిపాల్ డా. వి.వి. నాగేశ్వర రావు మాట్లాడుతూ తమ సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసి చీరాలలో చేరటం విద్యార్థులకు ఒక గొప్ప అవకాశం అని దానిని సద్వినియోగ పరచుకోవాలని తెలిపారు. ఫార్మసి విద్యార్థులు హెల్త్ కేర్ ఇండస్ట్రిలో ప్రముఖ పాత్ర వహిస్తారని, ఫార్మసి విద్యార్థులు ఔషదాల తయారి, డ్రగ్ ప్రిస్క్రిప్షన్‌లో కీలక పాత్ర పోషిస్థారన్నారు. కళాశాలలో ఉన్న ఆధునిక ప్రయోగ శాలలు, ల్కెబ్రరి, కంప్యూటర్ లాబ్ వంటి సౌటకర్యాలు ఉపయోగించుకుని ఉన్నత స్థాయిలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు అభివృద్ధి పధంలో పయనించటానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ప్రతిరోజూ కళాశాలకు తప్పక హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమములో ఆర్.వి. రమణ మూర్తి, (మేనేజర్, అడ్మినిస్ట్రేషన్), అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## చెంచు యువతకు ప్రభుత్వ పథకాలపై అవగాహన



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని చెంచుగూడెల యువతకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం గారపెంట చెంచు కమ్యూనిటీ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్ట సంస్థ ఏరియా కోఆర్డినేటర్ ఏ.శ్రీనివాసరావు మాట్లాడుతూ చెంచు గూడెలలో ప్రభుత్వ పథకాలు అందరికీ చేరేలా తమ సిబ్బంది క్షేత్రస్థాయిలో కృషి చేస్తున్నారని తెలిపారు. ఆధార్ కార్డు అప్‌డేట్‌లు, రేషన్ కార్డులు, ఉపాధి హామీ కార్డులు, బ్యాంకు ఖాతాలు, జననం, మరణ ధ్రువీకరణ పత్రాలపై గ్రామస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఐటీడీఏ డిప్యూటీ డిఎంహెచ్‌వో రవికుమార్ మాట్లాడుతూ చెంచు మహిళలు ఆసుపత్రులలోనే ప్రసవాలు జరిపించుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రులు అందించే ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ వంటి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. పుల్లలచెరువు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ ప్రతి చెంచు గ్రామాన్ని ప్రతిరోజూ సందర్శిస్తున్నానరన్నారు. గ్రామాల్లో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది గ్రామస్థాయిలో ఆరోగ్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రావణ్, అసిస్ట సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ ఎన్.హనుమంతరావు, కమ్యూనిటీ ఆర్గనైజర్ ఎన్. రాజ్యలక్ష్మి, శామ్యూల్, పీ.పోలయ్య, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## 'సూర్య' కథనానికి అధికారుల స్పందన





- చెన్నపాలెం జల సమస్య పరిష్కారం
- గూడెం మొత్తం బ్లీచింగ్ పరిశుభ్రత చర్యలు
- మెడికల్ క్యాంప్ నిర్వహించిన అధికారులు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: సూర్య కథనంతో కదిలిన అధికారులు పుల్లలచెరువు మండలంలోని గారపెంట పంచాయతీ చెన్నపాలెం చెంచు గూడెం గ్రామంలో నిల్వ నీటి సమస్యకు అధికారులు ముగింపు పలికారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి అధికారులు తక్షణమే చర్యలు ప్రారంభించారు.కుంటకు గండి కొట్టి నిల్వ నీటిని బయటకు పంపించి గ్రామం మొత్తాన్ని శుభ్రం చేశారు. చెంచు గూడెం వీధులన్నింటిలో బ్లీచింగ్ పొడి చల్లి దోమల వ్యాప్తి నివారణ చర్యలు చేపట్టారు. మురుగు నీటిని తొలగించి పరిశుభ్ర వాతావరణం నెలకొల్పారు. గూడెంలో నివసిస్తున్న ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఏవైనా ఆరోగ్య సమస్యలు ఎదురైతే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గ్రామ ప్రజలు సూర్య పత్రికకు ధన్యవాదాలు తెలుపుతూ 'మా వేదనను వెలుగులోకి తెచ్చి, అధికారులు స్పందించేలా చేసినందుకు సంతోషంగా ఉంది' అన్నారు. అధికారులు గ్రామ పరిస్థితి పూర్తిగా సాధారణ స్థితికి వచ్చే వరకు పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు.



## తాత్కాలికంగా చీరాల బీచ్‌లు మూసివేత

చీరాల , మేజర్‌న్యూస్ : పర్యాటకులు మరియు భక్తుల భద్రత దృష్ట్యా చీరాల నియోజకవర్గంలోని బీచ్‌లను తాత్కాలికంగా మూసివేసినట్టు టిడిపి అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ తెలిపారు. బుధవారం ఆయన సముద్ర తీర ప్రాంతాన్ని సందర్శించి, సముద్ర అలల కారణంగా కోతకు గురైన ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, సాధ్యమైనంత త్వరగా సాధారణ పరిస్థితులు నెలకొనేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్టు చెప్పారు. అప్పటివరకు ప్రజలు, పర్యాటకులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రశేఖర్, అక్కయ్యపాలెం వీఆర్వో భాష, ఇతర అధికారులు, టిడిపి నేతలు పాల్గొన్నారు.



## నివాళులర్పించిన కోన రఘుపతి

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు.. అల్లూరు గ్రామ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు.. సొసైటీ మాజీ సభ్యులు అక్కల చిన్న రాజారెడ్డి అనారోగ్యంతో రాత్రి స్వగ్రామం అల్లూరు లో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైయస్సార్ సిపి బాపట్ల నియోజకవర్గం సమన్వయకర్త, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి అల్లూరు గ్రామానికి వచ్చి చిన్న రాజారెడ్డి భౌతికాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో పిట్టలవానిపాలెం మండల అధ్యక్షు లు ఉయ్యూరి లీలా శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు వాలి శివారెడ్డి, మండే విజయ్ కుమార్, బడుగు ప్రకాష్, శివకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.



## ఈ క్రాప్‌లో నమోదైన పంటలను పరిశీలించిన కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్:ఈ క్రాప్ లో నమోదైన పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులకు బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ పలు సూచనలు చేశారు. ఈ క్రాప్ లో నమోదైన పంటలను బుధవారం, బాపట్ల జిల్లా కంకటపాలెం గ్రామంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సూపర్ చెక్ చేశారు. ఈ సందర్భంగా సర్వే నెంబర్ 2 లో ఈ క్రాప్ 5.9 వర్షన్, ఈ పంట యాప్ లో ఆన్లైన్ ద్వారా నమోదు చేసిన మన్నెం నిమ్మి కి చెందిన 3 ఎకరాల 19 సెంట్ల పొలంలో వేసిన వరి పైరును ఆయన పరిశీలించారు.రైతులకు ఫోన్ చేసి పంట వివరాలను తెలుసుకున్నారు. గ్రామంలో ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ గ్రామ సర్పంచ్ కి తెలిపారు. గ్రామంలో ఎవరు కూడా ఆరుబయట మలవిసర్జన చేయకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. గ్రామంలో ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల మండల వ్యవసాయ అధికారి శారద, కంకటపాలెం సర్పంచ్ మద్దిరాల వందనం, వీఆర్ఓ సుధారాణి, వి ఏ ఏ షబీనా మరియు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గోవులను అడ్డుకున్న పోలీసులు





బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండల పరిధిలోని వెతుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లోని అక్రమంగా లారీలో గోవులను తరలిస్తున్న సమాచారం అందుకున్న వెదుళ్ళపల్లి పోలీసులు బుధవారం అడ్డుకున్నారు. లారీని తనిఖీ చేయ గా 30 గోవులు ఉన్నట్లు గుర్తించారు. వెంటనే సమాచారం ఉన్నతాధికారులకు చేరవయ్యగా వారు గోశాలకు గోవులను తరలించాలని ఆదేశించారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు.

సూర్య www.suryaa.com

PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల









# వైభవంగా కార్తీక పౌర్ణమి

- జిల్లా వ్యాప్తంగా భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు
- పూజల్లో ఎమ్మెల్యే దామచర్ల దంపతులు, గొట్టిపాటి లక్ష్మీ దంపతులు
- శ్రీగిరిలో శోభాయమానంగా కార్తీక దీపోత్సవం
- కొత్తపట్నం సముద్రతీరంలో భక్తులు పుణ్యస్నానాలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లావ్యాప్తంగా కార్తీక పౌర్ణమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. వేకువజాము నుండే దేవాలయాల వద్ద భక్తులు బారులు తీరారు. కుటుంబ సమేతంగా విశేష పూజలు చేశారు. జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరంలో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. నగరంలోని కేశవస్వామిపేట శివాలయంలో ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ దంపతులు కార్తీక పౌర్ణమి పూజలు నిర్వహించారు. అదే విధంగా దర్శి టిడిపి ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, లలిత్ సాగర్‌లు నగరంలోని శివాలయంలో విశేష పూజలు చేశారు. ముందుగా వారికి ఆలయ కమిటీ సాదర స్వాగతం పలికారు. అదే విధంగా ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక మాస ప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా బుధవారం ఉదయంవైఖానస ఆగమ పండితులు పరాంకుశం సీతారామాచార్యులు బృందం ఆధ్వర్యంలో శ్రీవారికి అష్టోత్తర శత సహస్ర కలశాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం శ్రీగిరి ఆలయంలో కార్తీక దీపోత్సవాన్ని శోభాయమానంగా నిర్వహించారు. దీప కాంతులు పరమాత్ముని చిరు నగవు రేఖల కాంతులను తలపించాయి, శ్రీవారి శంఖు చక్రాలతోపాటు తిరునామాన్ని కూడా భక్తులు ప్రమిదలతో ఏర్పరచారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తల మండలి ప్రతినిధులు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి, ఆలూరు జై శంకర్, ఆలయ అర్చకులు వేద పండితులు, సిబ్బంది తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందచేశారు.

## శ్రీ హరిహర క్షేత్రంలో శివ జ్వాలాతోరణం

### మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, కుటుంబ సభ్యుల పూజలు

### జ్వాలాతోరణానికి బారులు తీరిన భక్తులు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: కార్తీక పూర్ణమి బుధవారం రాత్రి హరిహర క్షేత్రంలో జ్వాలాతోరణ మహెూత్సవం లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా కుటుంబ సభ్యులు, సకల దీక్షా స్వాములు, మహిళలు జ్వాలాతోరణ మహెూత్సవం లో పాల్గొని శ్రీ పార్వతి సమేత నగరేశ్వర స్వామి ఆశీస్సులు అందుకున్నారు. కార్తీక పూర్ణమి సందర్భంగా మహిళలు క్షేత్రంలో దీపాలు వెలిగించారు. శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా పెద్ద బాబు, శిద్దా సుధాకర్, శిద్దా సాయి బాబు,శిద్దా సురేష్ ఆలయంలో వేంచేసి ఉన్న సకల దేవతలకు, శ్రీ పార్వతి సమేత నగరేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో చండి హెూమం, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు విశేషంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, మారేడు దళార్చన, విశేష పూల అలంకారాలతో నగరేశ్వర స్వామి భక్తులకు దర్శనం ఇచ్చారు. కార్తీకపూర్ణమి పునస్కరించుకొని ఆలయానికి విచ్చేసిన భక్తులకు, సర్వ దీక్ష స్వాములకు శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు, సకల దీక్ష స్వాములకు అల్పాహారం ఏర్పాటు చేశారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి మహాపూర్ణాహుతిలో పాల్గొని, కోటి దీపాలు వెలిగించారు. ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ, హరికృష్ణ శర్మ, హరికుమారాచార్యులు, కృష్ణశర్మ భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.





## కార్తీక పౌర్ణమి మహిళల కోలాటంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: కార్తీక పౌర్ణమి సందర్భంగా తాళ్లూరు మండలం తురకపాలెంలో టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన మహిళల కోలాటం ప్రదర్శనలో ముఖ్యఅతిధులుగా దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ – లలిత్‌సాగర్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోలాటం ప్రదర్శించిన 40 మంది మహిళలకు డాక్టర్ లక్ష్మి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తురకపాలెం, తాళ్లూరు నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మన అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా తాత ప్రసాద్ మరొకసారి ఎన్నికైన సందర్భంగా సభ్యులందరూ ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది. మన అసోసియేషన్ కు అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. మరొకసారి హ్యాట్రిక్‌గా ఎన్నికైన తాత ప్రసాద్‌ను అభినందించారు. అలాగే అసోసియేషన్ అభివృద్ధి కోసం పనిచేయాలని సూచించారు.











## తీరంలో కార్తీక శోభ

### పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు - తీరం వెంబడి పోలీస్ బందోబస్తు

### అత్యధిక సంఖ్యలో తరలివచ్చిన మహిళా భక్తులు, స్వాములు

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : కార్తీక పౌర్ణమి సముద్ర స్థానాలు సందర్భంగా కొత్తపట్నం బీచ్ కార్తీక శోభతో కళకళలాడింది. తెల్లవారుజామున నాలుగు గంటల నుండి భక్తులు ఒంగోలు నుండి తరలివచ్చి సముద్రం తీరంలో స్నానమాచరించి మట్టితో శివలింగాలను చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మహిళలు ఎక్కువ సంఖ్యలో తరలిరావడం జరిగింది. అయ్యప్ప భక్తులు భవానీ భక్తులు మహిళలు వెంకటేశ్వర స్వామి భక్తులు అశేషంగా తరలివచ్చి సముద్రపు ఒడ్డున పూజల నిర్వహించడం జరిగింది. పౌర్ణమి కూడా ఉదయం ఏడు గంటల్లోపు వెళ్లిపోవడంతో భక్తులు తెల్లవారుజాము నుండే సముద్రానికి క్యూ కట్టారు. అయితే అల్పపీడనం ఏర్పడిందన్న ప్రభావంతో పోలీస్ శాఖ ముందస్తు హెచ్చరిక జారీ చేయడంతో సముద్రానికి వచ్చే భక్తులు సంఖ్య తగ్గిపోయింది. మత్స్యశాఖ పోలీస్ పంచాయతీ రెవెన్యూ శాఖల అధికారులు అందరినీ కలుపుకొని మండల స్పెషల్ ఆఫీసర్ డిఆర్డిఏ పిడి టి నారాయణ బీచ్ వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించారు. సిబ్బంది ఆధ్వర్యంలో కొత్తపట్నం, ఈతముక్కల, మడనూరు సముద్ర తీరాల వెంట ప్రత్యేక బోట్లతో గజ ఈతగాల్ల పహారాతో ఒడ్డున నిఘ ఏర్పాటు చేశారు. జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ మండల స్పెషల్ ఆఫీసర్ టి. నారాయణ ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి లక్ష్మీప్రసన్న తదితరు జిల్లా అధికారులు ఈసారి సముద్ర స్నానాల ఏర్పాట్లను ముమ్మరంగా పర్యవేక్షించడం జరిగింది. ఒంగోలు డిఎస్పి ఆదేశాలతో రెండో పట్టణ సీఐ మేడా శ్రీనివాసరావు సూచనలతో కొత్తపట్నం ఎస్సై వి. సుధాకర్ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఏర్పాటు చేశారు. సముద్ర స్నానం చేసిన అనంతరం కొత్తపట్నం రెడ్డిపాలెంలోని శివాలయములో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గ్రామస్తులు సహకారంతో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకపోవడంతో పోలీస్ శాఖ ప్రశాంతంగా ఊపిరి తీసుకుంది. ఈ కార్యక్రమంలో కొత్తపట్నం తహసిల్దార్ కే. శాంతి ఎంపీడీవో శ్రీకృష్ణ డిప్యూటీ ఎంపీడీవో వేణుగోపాల కృష్ణమూర్తి వెలుగు ఏటీఎం బలగాని ప్రసాద్ సంబంధిత అధికారులు

# అద్దంకి - రేణింగవరం రహదారిలో గోతులు పూడ్చండి



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి రేణిం గవరం రహదారిలో కాకాని కుంట వద్ద, జార్లపాలెం అడ్డరోడ్డు సమీపంలో ఏర్పడి రెండు గుంతలకు మరమ్మత్తులు జరిపి ప్రమాదాలను నివారించాలని పట్టణ ప్రజా సంఘాల తరఫున మన్నం త్రిమూర్తులు కోరారు. కాకానికుంట వద్ద ప్రమాదకరమైన సుమారు 10 అంగుళాల లోతు రెండు అడుగుల వెడల్పు గల గుంత ఏర్పడిం దన్నారు. జార్లపాలెం వద్ద లో లెవెల్ చప్టా నందు సుమారు అడుగులోతు అడుగు వెడల్పు 20 అడుగుల పొడవున ప్రమాదకరమైన గొయ్యి ఏర్పడిందన్నారు. ఈ రహదారిలో కర్నూల్ నుంచి అమరావతి, విజయవాడ వెళ్లే వాహనాలన్నీ ఈ మార్గంలోనే తిరుగుతుంటాయని అన్నారు. ఎంతోకాలంగా ఈ రెండు చోట్ల రహదారి ప్రమాదకరంగా ఉన్నప్పటికీ ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. తక్షణమే రెండు చోట్ల రహదారి మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆయన కోరారు.

## శివలింగానికి అభిషేకం నిర్వహించిన నాయకులు



నిజాంపట్నం, మేజర్ న్యూస్: కార్తీక పౌర్ణమి పురస్కరించుకున మండలంలోని కూచినపూడి గ్రామంలో బుధవారం శాంతిధామ్ నిర్వహణలో శ్రీ రఘురాం సొసైటీ ఆధ్వర్యంలో మృతిక శివలింగానికి మహా రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వారి సోదరులు టిడిపి సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్ చెరుకుపల్లి టిడిపి మండల పార్టీ అధ్యక్షులు తాత ఏడుకొండలు, రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము కలసి మహా రుద్రాభిషేకం కార్యక్రమంలో పాల్గొని మృతిక శివలింగానికి పంచాభ్రుత అభిషేకం చేశారు. వేద పండితులతో ప్రత్యేక హెూమం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కేసన రామకృష్ణ, నల్లపాటి ఎల్లయ్య, నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్మికులకు దుప్పట్ల పంపిణీ

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామంలోని అద్దేపల్లి కి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు బొలిశెట్టి శ్రీనివాసరావు తన జన్మదినోత్సవం సందర్భంగా పంచాయతీ కార్మికులకు దుప్పట్లు పంపిణి చేశారు. రాబోయే కాలములో కూడ మరిన్ని సేవకార్యక్రములుజం ట గ్రామాల పేద ప్రజలకు చేస్తామన్నారు. కార్యక్రమంలో నిర్మల దేవి,శివరామప్రసాద్, శెనగపల్లి శ్రీనివాసరావు, మద్దుల అయ్యప్ప,మద్దుల గోవిందరాజులు, జిలాని పాల్గొన్నారు.



## హమాలీలకు బియ్యం పంపిణీ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ బాపట్ల ఆధ్వర్యంలో కర్లపాలెంలో మెంతా తుఫాను బాధితులైన 20 అమాలీల కుటుంబాలకు10 కేజీల బియ్యంను ఫౌండేషన్ అధ్యక్షుడు పెనుమెత్స శివాజీ రాజు అందజేసినారు. ఈ సందర్భంగా శివాజీ రాజు మాట్లాడుతూ సేవే పరమావధిగా ప్రతి సోమవారం పేదలకు బియ్యం పంపిణీ,ఆపదలో ఉన్న వారికి చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమ ం లో శ్రీ ఛత్రపతి శివాజీ సేవా సంస్థ సభ్యులు ముదు నూరి సతీష్ కుమార్ రాజు, వేగిరాజు శ్రీనివాసరాజు, భాగ్యరాజు, కృష్ణ కాంతు, సురేష్, వీరాంజనేయులు, పాల్గొన్నారు



## శివనామస్మరణతో పోటెత్తిన భక్తులు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం అగ్రహారంలోని శ్రీ గంగా గౌరీ సమేత బదరి కేదారేశ్వరస్వామి శివాలయంలో ఆలయ అర్చక స్వామి వాసుదేవశాస్త్రి ఆధ్వర్యంలో కార్తీక మాసం పౌర్ణమి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి విశేష పూజలు,అభిషేకాలు,అలంకరణలు చేశారు. భక్తులు ఆలయ ప్రదక్షిణ చేసి దీపాలు వెలిగించి పూజలు చేశారు. స్వామి వారి దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. తునుగుంట్ల రామ్మోహన్ రావు,పానుగంటి హరినాధా బాబు, కృష్ణమూర్తిలు దాతల సహకారంతో భక్తులకు ప్రసాదంను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పరిమి రామకృష్ణశాయి,రామకృష్ణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మానుష్యంగా సముద్ర తీరాలు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: కార్తీక మాసంలోనీ కార్తీక పౌర్ణమి రోజు అయినా బుధవారం భక్తులు ,యాత్రికులు, సందర్శికులకు నిరాసే మిగిలింది. వివరాల్లోకి వెళ్తే కార్తీక పౌర్ణమి సంవత్సరంలో ఒక్కసారి వచ్చే కార్తీక మాసంలో కార్తీక పౌర్ణమి రోజు భక్తులు యాత్రికులు, సముద్ర తీరానికి వెళ్లి పుణ్యస్నానాలు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించి వారికి ఇష్టమైన దైవ మైన దేవుళ్లను మనసులో కోర్కెలు కోరుకుంటారు. ఈ క్రమంలో ఈ సంవత్సరం మొంథా తుఫాను రావటం సముద్రతీరం తుఫాను ప్రభావానికి అల్లా కులాలంగా మారి సుడిగుండాలతో పెద్ద పెద్ద గుతలతో ఏర్పడి ఉంది. యాత్రికులకు ప్రమాదాలు జరుగుతాయేమోనని క్రమంలో ముందు జాగ్రత్త చర్యలో భాగంగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకునిజాంపట్నం హార్బర్, దిండి పరిశావారిపాలెం, నక్షత్ర నగర్ బీచ్ లను తాత్కాలికంగా మూసివేసి గట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకున్న నిజాంపట్నం ఎస్సై కందుల తిరుపతిరావు వారిసిబ్బంది, అడవులుదీవి ఎస్సై బత్తుల బాబురావు వారిసిబ్బంది, మెరైన్ సీఐ ఏవి .సురేష్ కుమార్ వారి సిబ్బంది పర్యవేక్షించారు.

## పట్టణ టిడిపి పార్టీ కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం





అద్దంకి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా బుధవారం అద్దంకిలోని పోతురాజు గండిలో గల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెదేపా నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పట్టణ కార్యవర్గాన్ని పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడుగా 18 వ వార్డుకు చెందిన అరిగల నాగరాజు, ఉపాధ్యక్షుడుగా 8వ వార్డుకు చెందిన దొప్పలపూడి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా 7వ వార్డుకు చెందిన యనగండ్ల శ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోశాధికారి మామిడి రాంబాబు, కార్యనిర్వాహక కార్యదర్శులు:- ఇక్కుర్తి శ్రీనివాసరావు, షేక్ మహబూబ్ (మాబు), అద్దంకి ఏడుకొండలును ఎన్నుకున్నారు. కార్యదర్శులుగా:- కన్నెబోయిన మణికంఠ, పప్పుల శ్రీనివాసరావు, బండారు వెంకట రావు లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిక కాబడిన నేతలు మాట్లాడుతూ పార్టీకి ఇటు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారం మరియు పార్టీ మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే తమ నియామకానికి సహకరించిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు, పట్టణ వార్డులలోని నేతలందరికి ధన్యవాదాలు తెలిపారు.

## అగ్ని ప్రమాద బాధితుడికి ఎమ్మెల్యే అపన్నహస్తం



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: అగ్నిప్రమాదంలో నష్టపోయిన కుటుంబానికి ఎమ్మెల్యే ఏలూరి సంబశివరావు అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించారు. బాపట్ల జిల్లా చిన్నగంజాం మండల పరి ధిలోని మోటుపల్లి పంచాయతీ అడివిదిపా లెంలో మంగళవారం వడ్లమూడి వెంక ట్రావు చెందిన గృహంలో విద్యుత్ లోపంతో మంటలు చెలరేగి, ఇంటిలో ఉన్న సుమారు లక్షన్నర రూపాయల విలువైన గృహెూపకర ణాలు, ఫర్నీచర్, ఇతర వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యన నేపథ్యంలో పర్చురు ఎమ్మెల్యే ఏలూరి సంబశివరావు బాధితుని కుటుంబనికి ఇరవై వేలు ఆర్థిక సహాయన్ని మండల తెదేపా నాయకుల ద్వారా అందించి బాధిత కుటుంబనికి అండగా ఉంటామని, ధైర్యం చేప్పారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కార్యదర్శి అబ్దుల్ కలాం అజాద్,బాపట్ల జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు కొంద్రగుట్ట శ్రీహరి బాబు, వడ్లమూడి సత్యనారాయణ , నక్కల వీరరాఘవులు ,ఐ టిడిపి పిత రాంబాబు మరియు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## నేడు ఈదుపల్లి ఫీడర్ విద్యుత్తు సరఫరాలో అంతరాయం



నగరం, మేజర్‌న్యూస్: నగరం 33/11కెవి సబ్ స్టేషన్ పరిధిలోని 11కెవి ఈదుపల్లి ఫీడర్ మరమ్మతులు కారణంగా రేపు అనగా గురు వారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈదుపల్లి, తాడివాక వారిపాలెం, పూడివాడ, కమ్మ వారి పాలెం, ముత్తుపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని స్థానిక అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎండి నాగుల్‌మీరా తెలిపారు.



## ఈనెల నుంచే విద్యుత్తు బిల్లులు తగ్గింపు

అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్రప్రభుత్వ నిర్ణయంతో విద్యుత్తు బిల్లులు తగ్గింపు ప్రక్రియ ఈనెల బిల్లు నుంచే ప్రారంభమవుతుందని ఏఈ ఆర్.వి.ఎస్. శివప్రసాద్‌అన్నారు. మండల పరిషత్ సాధారణ సమవేశం ఎంపీపీ అవిశన జ్యోతి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈసందర్భంగా మండల స్థాయి అధికారులు శాఖాపరమైన నివేదికలు చదివి వినిపించారు. ఉద్యాన శాఖాధికారి ఎస్.దీప్తి మాట్లాడుతూ తమశాఖ పరంగా మండలంలో రూ.1.20కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు చెప్పారు. ఈ పంట నమోదు చేసుకున్న వారికి మాత్రమే పరిహారం అందుతుందన్నారు. పంచాయతీరాజ్ ఏఈ ఎల్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మొంథా తుఫాన్ ప్రభావతో ఏర్పడిన గండ్లను త్వరలో పూడుస్తామన్నారు. నష్టాలు తక్కువగానే ఉన్నట్లు వివరించారు. ఎంఈవో కే.వీ. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ కృషితో పది వేల సైకిళ్లు పంపిణీ చేస్తున్నారన్నారు. ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ రామాంజనేయులు మాట్లాడుతూ మండలం లోని 26 గ్రామాల్లో జల్జీవన్ మిషన్ పనులు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. ఆర్టీసీ, ఇరిగేషన్, వెలుగు, ఉపాధిహామీ,ఆరోగ్య శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు.



## లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో గిరి ప్రదక్షణ

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలం సింగరకొండ పై వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామి గిరి ప్రదక్షణ కార్యక్రమం జరిగింది. తదనంతరం దామోదర స్వామి పూజా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కార్యని ర్వాహణాధికారి మద్దినేని శ్రీనివాసరావు, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవ స్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ గుంజి శ్రీనివాసరావు దంపతులు మరియు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ధర్మకర్తల మండలి చైర్మన్ చుండూరి మురళి సుధాకర్ రావు గిరి ప్రదక్షిణ ప్రచారకర్త శ్రీ కర్రి రమాసుందరి పాల్గొన్నారు.

## ఆయుర్వేదంతో దీర్ఘకాలిక వ్యాధులు దూరం




కర్లపాలెం, మేజర్ న్యూస్. పురాతన వైద్యం అయిన ఆయుర్వేదంతో దీర్ఘకాలిక రోగాల సైతం దూరం చేయవచ్చని డాక్టర్ సిద్దార్థ అన్నారు. కర్లపాలెం సత్యసాయి సేవా మందిరంలో పౌర్ణమి సందర్భంగా ఆయుష్ శాఖ వారి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ సిద్దార్థ పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా సేవా సంస్థలు సభ్యులు వెంకన్న,కొల్లిపర సుబ్బారావు, జిడుగు వెంకటేశ్వర్లు, ఆయుర్వేద వైద్యశాల సిబ్బంది కె.రమేష్, వివి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి సభ్యుని కుటుంబానికి ప్రమాద బీమా అందజేత

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం పంచాయతీలోని టీడీపీ పార్టీ కార్యకర్త కనమర్లపూడి అజయ్ కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా నామిని అయిన వారి తల్లి పద్మావతికి 5 లక్షలు రూపాయిల చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ పార్టీ మండల అధ్యక్షులు ఏపూరి భూపతిరావు మాట్లాడుతూ పార్టీకి వెన్నంటి ఉండి నడిచిన వారిని కష్టకాలంలో టీడీపీ పార్టీ ఆదుకొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి షేక్ బాజి,ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష,జడ్పీటీసీ పిట్ల వేణుగోపాలరెడ్డి, కుమ్మరికుంట దాస్,బుల్లియ్య,పిట్ల వసంతరెడ్డి,కట్టా సుజాత,బొద్దుకురి విజయ తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి రైతు తప్పనిసరిగా విశిష్ట సంఖ్య ఉండాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి రైతు తప్పనిసరిగా ఉండాలని మండల వ్యవసాయ శాఖ అధికారి మహేష్ బాబు తెలిపారు. బుధవారం కారుమూరు పేటేరు గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఓ మాట్లాడుతూ రైతులకు వివిధ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. రైతు విశిష్ట సంఖ్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి రైతు తప్పనిసరిగా విశిష్ట సంఖ్య కలిగి ఉండాలని, ఇంకా పెండింగ్‌లో ఉన్న వారు ఐదు రోజుల్లోపు నమోదు పూర్తి చేయాలి అని సూచించారు. వరి పొలాలలో మానిపండు తెగులు గమనించబడినట్లు తెలిపారు. దీని నివారణ కోసం రైతులు కాపర్ ఆక్సి క్లోరైడ్ లీటరు నీటికి 2.5 గ్రాములు లేదా ప్రోపికోనజోల్ లీటరు నీటికి 1 గ్రాము కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రాయల్ బాబు, యశస్విని, గ్రామ సర్పంచ్ పలువురు రైతులు పాల్గొన్నారు.



## పదోన్నతిపై బదిలీ అయిన నాగలక్ష్మికి సత్కారం

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: పల్లికోన గ్రామం సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ గా పనిచేయుచున్న ఉయ్యూరు నాగలక్ష్మి కి ప్రమోషన్ రావడంతో నిజాంపట్నం సెక్రెటరీగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా పల్లికోన గ్రామ సచివాలయంలో నాగలక్ష్మి కి అభినందనలు తెలుపుతూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దున్న తిరుపతి బాబు,మాజీ సర్పంచ్ లు రాయన ప్రసాదరావు,మండవ రామ కోటేశ్వర రావు,బూత్ కన్వీనర్ రావూరి నవీన్,బూత్ కన్వీనర్ పురమ నాగరాజు,తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావూరు వరప్రసాద్ సొసైటీ డైరెక్టర్ సోమశేఖర్ రావు పంచాయతీ సెక్రెటరీ విజయ్ మణి బాబు వెల్ఫేర్ అసిస్టెంట్ వాగోలు సురేష్,సర్వే యార్ రవికుమార్, సచివాలయ సిబ్బంది పలువురు కలిసి ఉయ్యూరు నాగలక్ష్మి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ మణి బాబు, వెల్ఫేర్ అసిస్టెంట్ సురేష్ వాగోలు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని గాయాలు



బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని కర్లపాలెం రోడ్డు హీరో హెూండా షోరూం ఎదురుగా బుధవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో గుర్తుతెలియని వ్యక్తి అపరస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు ఆ వ్యక్తికి గాయాలు అయ్యాయి స్పందించిన స్థానికులు ఏరియా వైద్యశాలకు తరలించారు అతనికి చికిత్స జరుగుతుంది ఇతని గురించి తెలిసిన వాళ్ళు ఎవరైనా ఉంటే టౌన్ పోలీస్ స్టేషన్ కి తెలియజేయాలి సెల్ నెంబర్ 9440796171.

# జారిపడే రోడ్డులో నడకే సవాల్





పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని ముటుకుల గ్రామ ప్రధాన రహదారి పరిస్థితి ప్రజల ఊహలకు అందని స్థాయిలో దారుణంగా మారింది. కాలువలు లేకపోవడంతో హెూటల్‌లు, దుకాణాలు వదిలే నీరు వర్షపు నీటితో కలసి రహదారిలో నిల్వవుతోంది. ఫలితంగా బంకమట్టి తేలి, రోడ్డు మొత్తం జారిపడే బురద పూసిన మైదానంలా మారిపోయింది. ప్రతిరోజూ ఈ రహదారిపై ప్రయాణించే ప్రజలు, విద్యార్థులు, వాహనదారులు ప్రాణాలను గుప్పిట్లో పెట్టి నడుస్తున్నారు. రెండు చక్రాల వాహనాలు తరచూ జారిపడటంతో ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు మాత్రం కళ్ళు మూసుకుని చూస్తూ ఊరుకుంటున్నారు. ముటుకుల రోడ్డు పరిస్తితి చూసి గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఏళ్లుగా ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నాం. కాలువలు లేక వర్షం పడితే రోడ్డు నీరు నిల్వ ఉండి జారుడు బండగా మారిపోతోంది ఎంతసార్లు ఫిర్యాదు చేసినా ఎవ్వరూ పట్టించుకో వడం లేదు అంటూ మండిపడుతున్నారు. ముటుకుల గ్రామ రహదారి పరిస్థితి చూడగానే అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా తెలుస్తోంది. గ్రామ పంచాయతీకి వచ్చిన నిధులు లక్షలకు లక్షలు మార్చుకోవడం తెలుసుగాని గ్రామ అభివృద్ధి, గ్రామంలో ఉన్న ఇలాంటి సమస్యలు మాత్రం పరిష్కారం చేయడం పట్టవా?అని ప్రశ్నిస్తున్నారు. ఎన్నికలొస్తే నాయకులకు ప్రజల ఓట్లు కావాలి కానీ ప్రజల సమస్యలు మాత్రం పట్టించుకోవడం తెలియదు అని ప్రజాప్రతి నిధులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ప్రధాన సమస్యలుగా ఉన్న ఈ రోడ్డు, సైడు కాలువలు నిర్మించకుండా కొద్ది రోజులలో జరగనున్న పంచాయితీ ఎన్నికల్లో ఏమోకం పెట్టుకొని ఓట్లు అడగటానికి వస్తారో చూస్తామని మండిపడుతున్నారు. సమస్యలు పరిష్కరించకుండా వస్తె అడుగు పెట్టనిచ్చేదే లేదని గ్రామస్తులు అంటున్నారు. ఈ దుస్థితిని అధికారులు గమనించి, వెంటనే రహదారి పునర్నిర్మాణం చేసి సైడు కాలువలు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఉచిత పశువైద్య శిబిరాన్ని సద్వినియోగ పరుచుకోవాలి



నగరం, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పశు వైద్య అధికారులచే ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని రైతులు సద్వినియోగపరుచు కోవాలని రేపల్లె ప్రాంతీయ పశు వైద్యులు(ఏడి) నాంచారయ్య తెలిపారు. ఈ మేరకు బుధవారం నగరం మండలం అల్లపర్రు గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎల్‌ఓ ఏ నుండి డాక్టర్ సుధాకర్ (ఈవో) డాక్టర్ చలపతి, డాక్టర్ కరిముల్లా, డాక్టర్ రజిత, డాక్టర్ హేమ ప్రియ, సిబ్బంది పాల్గొని 20 ఆవులకు ముద్ద చర్మపు వ్యాధి రాకుండా టీకాలు వేశారు. అలాగే 30 దూడలకు పురుగుమందు పంపిణీ 42 గేదెలకు గర్భకోశ వ్యాధులకు చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయిబాబా ట్రస్ట్ వారు పాల్గొన్నారు. మరియు 65 మినరల్ మిక్సర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. డాక్టర్ సుధాకర్ బాబు రైతులకు పశువులకు ఎద గుర్తించడం మరియు పశువుల పోషణ గురించి వివరించారు. అంతేకాక పెయ్యిదోడల వీర్యం రూ150 కే ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.



## రబీ సీజన్‌కు పొలం పిలుస్తుంది

తర్లపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని సీత నాగులవరం, సూర్య పల్లి, రబీ సీజన్‌కి పొలం పిలుస్తోంది కార్యక్రమం మొదలైందని తెలిపారు. మండలంలోని సీతనాగులవరం సూరేపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రైతులకు అవసరమైన 25శాతం రాయితీతో పప్పుశనగ విత్తనాలు శుక్రవారం నుంచి పంపిణీ చేస్తామని తెలియజేశారు. రైతులకు తగు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దేవేంద్ర గౌడ్, విఏఏ జిలానీ, రైతులు పాల్గొన్నారు.

## పౌష్టికార పదార్థాలను గర్భవతులు సద్వినియోగం చేసుకోవాలి



కొల్లూరు,మేజర్‌న్యూస్: ప్రభుత్వ అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భవతులకు, బాలింతలకు,పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహార పదార్థాలను తీసుకుని సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ కార్యకర్త ఆదిలక్ష్మి తెలిపారు. మంగళవారం గౌడ పాలెం అంగన్వాడి కేంద్రంలో జరిగిన తల్లుల సమావేశంలో ఆదిలక్ష్మి మాట్లాడు తూ గర్భవతులు అంగన్వాడీ కేంద్రంలో తమ పేర్లు నమోదు చేయించుకుని ప్రతినెల బరువు లను పరిశీలించుకోవాల న్నారు. అంగ న్వాడి కేంద్రా ల్లోనే పోషక విలువలు కలిగిన పదార్థాల ను వాడుకోవాలని అన్నారు. అదేవి ధంగా ప్రతి నెల వైద్య పరీక్షలు చేయించుకో వాలన్నారు. బరువు తక్కువగా ఉంటే పోషక పదార్థాలను ఎక్కువగా మోతాదులో తీసుకుం టూ వైద్యుల సలహాలు తీసుకోవాలన్నారు. తల్లులు తమ పిల్లలను ప్రతినెలా అంగన్వాడీ కేంద్రంలో బరువులు పరిశీలించుకోవాలన్నారు. బరువు తక్కువగా ఉంటే ఎక్కువ పోషక పదా ర్థాలను వాడాలన్నారు. తల్లులు, గర్భవతులు అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకో వాలని అన్నారు. ముందుగా పిల్లల, గర్భవతుల బరువు లను పరిశీలించి రికార్డులలో నమోదు చేశారు. కార్యక్రమంలో తల్లులు,గర్భవతులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

బాపట్ల మేజర్ న్యూస్ సూర్యులంక ఫ్లైఓవర్ బ్రిడ్జి దగ్గర బైక్ మీద వస్తున్న వ్యక్తి బైపాస్ రోడ్డు దాటుతుండగా చీరాల వైపు నుండి వస్తున్న కారు అతివేగంగా ఢీకొన్నది ఈ సంఘటనలు బైక్ పై వస్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి ఒక కాలు పూర్తిగా కట్ అవ్వడం జరిగింది. మృతుడు పట్టణంలోని ఇమ్మడిశెట్టి వారి పాలెం కి చెందిన ఆంజనేయులుగా గుర్తింపు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## నిరుపయోగంగా ఉన్న సమితి కార్యాలయాలను పరిశీలించిన శివప్రసాద్



నిజాంపట్నం, మేజర్ న్యూస్: తెలుగు దేశం పార్టీ మరియు ప్రభుత్వం ఏర్పాటు చేయక ముందు అప్పటి ప్రభుత్వాలలో గ్రామాలు సముతుల ఆధీనంలోనే పరిపాలన జరిగాయి. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించి ప్రభుత్వం అధికారంలోకి తీసుకువచ్చి రెవెన్యూ మండలాలు, మండల పరిషత్ కార్యాలయాలు ఏర్పాటు చేయుటకు తో సమితిలో కార్యక్రమాలు నిలిచిపోయాయి. ఈ తరుణంలో మండలంలోని పల్లపట్ల గ్రామంలో ఉన్న సమితి బ్లాక్ ఆఫీస్ కార్యాలయాలు నిరుపయోగంగా ఉండటంతో వాటిని కొన్ని సంవత్సరాలు అందులో డాక్టర్ అంబేద్కర్ రెసిడెన్స్ గురుకుల పాఠశాలకు కేటాయించి కొనసాగించారు. అయితే రెసిడెన్స్ ఎస్సి గురుకుల పాఠశాల నిజాంపట్నంకు మార్చడంతో అప్పటినుండి ఆ సమితి కార్యాలయాలు నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరాయి. ఈ క్రమంలో బుధవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వారి సోదరులు టిడిపి సీనియర్ నాయకులు శివప్రసాద్ ఆ సమి తి కార్యాలయాలను సందర్శించి నిరుపయోగంగా ఉండిపోయిన భవనా లను పరిశీలించారు. ఆయన వెంట పంచాయితీరాజ్ డి ఈ రామారావు, ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి, కూచినపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఓబోపోయిన వెంకట్ యాదవ్, చెరుకుపల్లి టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు తాత ఏడుకొండలు, రేపల్లె నియోజ కవర్గం తెలుగు యువత అధ్యక్షులు రాము కొల సాని, ఏఈ చక్రవర్తి, నాయకులు సొంటి శ్రీనివా సరావు, ఇతర అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సాంకేతిక ప్రతిభ కనబరిచిన ప్రకాశం ఇంజినీరింగ్ విద్యార్థులు



కందుకూరు, మేజర్‌న్యూస్: ఈనెల 4న కడపలోని కేఎస్ఆర్ఎమ్ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన ఇన్నోవేషన్ 2025 కంపిటీషన్ సాంకేతిక ఆవిష్కరణలకు వేదికగా నిలిచింది. వివిధ ప్రాంతాల నుండి అనేక కాలేజీల విద్యార్థులు తమ ప్రతిభను ఆవిష్కరించిన ఈ పోటీలో, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ, కందుకూరు విద్యార్థులు ప్రత్యేక గుర్తింపు సాధించారు. సి.ఎస్.ఈ-ఏఐ విభాగానికి చెందిన మూడవ సంవత్సరం విద్యార్థులు పవన్, రాఘవేంద్ర, గణేష్, మణికుమార్ రూపొందించిన 'మల్టీపర్పస్ బ్యాటరీ ఆపరేటెడ్ వెహికిల్ కమ్ ఇంటర్‌కల్టివేటర్' ప్రాజెక్ట్ సాంకేతికతకు కొత్త నిర్వచనం ఇచ్చింది. వ్యవసాయ అవసరాలకు తోడ్పడే విధంగా రూపొందిన ఈ ప్రాజెక్ట్ అందరి ప్రశంసలు అందుకుంది. ఈ ప్రాజెక్ట్ వెనుక ఉన్న మార్గదర్శక శక్తి ఆర్, డీన్ డా.ముప్పా లక్ష్మణరావు వారి మార్గదర్శకత్వంలో రూపొందిన ఈ ప్రాజెక్టను పరిశీలించి మెచ్చిన కేఎస్ఆర్ఎమ్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ విద్యార్థులకు అభినందన పత్రాలు అందజేశారు. తదనంతరం ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన అభినందన కార్యక్రమంలో కరస్పాండెంట్ విజయ్ శ్రీనివాస్ విద్యార్థులు మరియు డా.లక్ష్మణరావును అభినందించారు. ఇలాంటి ఆవిష్కరణాత్మక ఆలోచనలే రేపటి భారత సాంకేతిక భవిష్యత్తు ఈ స్ఫూర్తిని కొనసాగించి ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీని జాతీయ స్థాయిలో గర్వకారణంగా నిలపాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వి.హరి బాబు కూడా పాల్గొని విద్యార్థులను అభినందించారు.



## మొక్కజొన్నలో సస్య రక్షణ చర్యలు

అద్దంకి, మేజర్‌న్యూస్: మొక్కజొన్న లో సస్య రక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. కలవకూరు మరియు సింగరకొండపాలెం గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ మొక్కజొన్న లో కత్తెర పురుగు నివారణ చర్యలు తీసుకోవాలని, నివారణ కొరకు ఇమామెక్టిన్ బెంజోఏట్ మందు ను 1 గ్రాము లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని, మందు మొవ్వులో పడేటట్లు చూసుకోవాలని సూచించారు. తుఫాన్ ప్రభావం గా మొక్కలు ఎదుగుదల తక్కువ గా ఉన్నందున 28.28.0 లేదా 19.19.19 లేదా మల్టీ కె ఎకరాకు ఒక కేజీ చొప్పున పిచికారీ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు సీత, ప్రత్యూష , వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతా వెంకటేశ్వర రెడ్డి, ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు, తదితరులు పాల్గొన్నారు.

## త్రిపురాంతక స్వామి ఆలయంలో ఘనంగా జ్వాలాతోరణ వేడుకలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు లోని గంగా పార్వతీ సమేత త్రిపురాంతక స్వామి వారి ఆలయంలో బుధవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ఘనంగా జ్వాలాతోరణ వేడుకలు జరిగినవి. మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో ఈ వేడుకలకు తరలి వచ్చారు. మహిళలు ముఖ్యంగా దీపాలను వెలిగించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఎస్.బుజ్జి బాబు శర్మ ఆధ్వర్యంలో స్వామివార్లకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళలో శివాలయం ముందు వైభవంగా జ్వాలాతోరణ వేడుకలు జరిగినవి. వేలాది మంది భక్తులు ఈ వేడుకలకు తరలివచ్చారు. ఎండోమెంట్ ఈవో ఎన్.నారాయణరెడ్డి, ఆలయ చైర్మన్ శిఖాకొల్లి ఉమామహేశ్వరరావు, కమిటీ సభ్యులు, దాతలు, ఈ వేడుకలను పర్యవేక్షిస్తున్నారు. కార్తీక పౌర్ణమిలో భాగంగా ఉభయదాతలుగా ఆర్యవైశ్య నాయకులు గ్రంథే సంజీవరావు వ్యవహరించారు. ఈనెల 21వ తేదీ వరకు కార్తీక మాస వేడుకలు జరగనున్నవి. ఈనెల 18న మాస శివరాత్రి ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు ఎస్ బుజ్జి బాబు శర్మ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజలు, దాతలు ఆధ్వర్యంలో వేలా దిమందికి అన్నదాన వేడుకలను నిర్వహించనున్నారు. స్థానిక శివాలయంలో కార్తీక మాసంలో భాగంగా ప్రతిరోజు ఈ వేడుకలు ఘనంగా జరుగుచున్నవి.

## మానవత్వం చాటుకున్న నారాయణరెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఓ పెద్దాయన ఎండకు ఎండుతూ మొన్న కురిసిన భారీ వర్షాలలో తడుస్తూ అడుక్కుంటూ చలికి వణుకుతూ బక్క సిక్కి నడవలేని స్థితిలో గిద్దలూరు రైల్వే స్టేషన్ ముందు బాగాన ఒక మూలన కూర్చొని ఇబ్బంది పడుతున్న వ్యక్తిని అటుగా వెళుతున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘసేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు వెళ్లి పలకరించగా ఆయన బాధ వర్ణనాతీతంగా ఉంది కన్నీరు మున్నీరు అయిపోయాడు వాస్తవంగా ఆయన కష్టాన్ని దేవుడు తప్ప ఎవరమూ తీర్చలేని పరిస్థితి ఎక్కడైనా వదిలిపెడితే బాగుండు అనిపించి ఆశ్రమాలలో ఉంటావా అని అడగగా లక్షణంగా ఉంటాను నాయన అన్నారు. ఆశ్రమంలో చేర్చుకున్నందుకు ఆశ్రమం యాజమాన్యానికి అందరికీ కూడా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన బియస్ నారాయణరెడ్డి ప్రకృతి విపత్తుల వల్ల అనుకోకుండా జరిగే సంఘటనల ద్వారా అన్నీ కోల్పోయి నిరాశ్రయులుగా మిగిలినచో సెల్ 9441932390ను సంప్రదించాలన్నారు.

## చాట్లమడ గ్రామంలో కోటి సంతకాలు



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు పెద్దారవీడు మండలం, చాట్లమడ గ్రామంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రవేటీకరణకు వ్యతిరేకంగా వైస్సార్సీపీ ప్రజాఉద్యమం చేపట్టారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రయివేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా ఆ ఉత్తర్వులను వెనువెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం, నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ వైస్సార్ సీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా పెద్దారవీడు మండలం, చాట్లమడ గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి తదుపరి గడప గడప కి వెళ్లి సంతకాలు సేకరణలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ గుంటూ చిరంజీవి, చాట్లమడ గ్రామ సీనియర్ నాయకులు దుద్యాల కోటిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మూల శ్రీనివాస్ రెడ్డి, ఏర్వ సత్యనారాయణ రెడ్డి, భూసా వెంకటేశ్వర్లు, అలిశెట్టి వెంకటేశ్వర్లు, యర్రగొండ సత్యం, మూల శ్రీనివాస్ రెడ్డి, ఏర్వ సుబ్బారెడ్డి, డీలర్ సోషల్ మీడియా కో కన్వీనర్ ఏర్వ మల్లికార్జున రెడ్డి, మాజీ ఎంపీపీ పెద్ద రాజయ్య అవుకు పోలయ్య వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## భైరవకోనలో వైసిపి నాయకుల పూజలు



సీఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రం భైరవకోనలో కార్తీకపౌర్ణమి సందర్భంగా బుధవారం కనిగిరి నియోజకవర్గ ఇంచార్జి దద్దాల నారాయణ, వైసిపి రాష్ట్రనాయకులు చింతలచెరువు సత్యనారాయణరెడ్డి,వైసిపి జిల్లాప్రధానకార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి, మండల వైసిపి అధ్యక్షుడు పాలగుళ్ల మల్లికార్జునరెడ్డి పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా శ్రీత్రిముఖ దుర్గభర్గులేశ్వరస్వామి కాలభైరవేశ్వరస్వామి నగరేశ్వర స్వామిలను అదేవిధంగా ప్రత్యేకంగా అలంకరించిన మండపం నందు త్రిముఖదుర్గ అమ్మవారి విగ్రహాన్ని దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. నాయకులను దేవస్థానం శేషవస్త్రంతో సత్కరించి ఆశీర్వదించారు. అనంతరం కాశీనాయన రెడ్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.



## వెలిగొండ కాలువను పట్టించుకోని అధికారులు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని వెలిగొండ ప్రాజెక్టు కాలువ నీటి ప్రవాహంతో స్థానిక రైతులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వెలిగొండ ప్రాజెక్టు కాలవలో భారీగా వరదనీరు వచ్చి చేరింది. ఆ నీటి వల్ల స్థానిక పంట పొలాలు మునిగిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. సంబంధిత అధికారులకు రైతులు ఫిర్యాదు చేయగా వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మీరే ఆ సమస్యల పరిష్కరించుకోవాలని తెలిపినట్లుగా రైతులు తెలిపారు. రైతులు నీటి ప్రవాహాన్ని తగ్గించేందుకు వెలిగొండ ప్రాజెక్టు కాలవను తవ్వారు. దీంతో కలుజువలపాడు నుండి తర్లుపాడు, వెళ్లే వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి వాహనదారుల సమస్యలు పరిష్కరించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## ఘనంగా కార్తీక పౌర్ణమి దినోత్సవ వేడుకలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోనే స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు కార్తీక పౌర్ణమి దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్.శ్రీనివాస్ రెడ్డి ముందుగా శివపార్వతుల విగ్రహానికి పూలమాలలు వేసి అలంకరించి పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు దీపాల ప్రాముఖ్యతను గురించి, దీపాల గొప్పతనం గురించి చాలా చక్కగా వివరించడం జరిగింది. దీపావళి అంటే అజ్ఞానం అనే అంధకారాన్ని తొలగించి విజ్ఞానం అనే జ్యోతిని వెలిగించడం అని చాలా చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి వెంకటలక్ష్మి, శైలజ, దివ్యభారతి, రాధిక, పర్వీన్, శివకుమారి, రేఖ, మాధవి, మంజు, అంజలి, రషీదా, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భైరవకోనలో పూజలు చేసిన కదిరి ప్రకాశరావు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: కార్తీకపౌర్ణమి సందర్భంగా ప్రముఖ పర్యాటక శైవక్షేత్రం భైరవకోనలో బుధవారం కదిరిబాబురావు విద్యాసంస్థల చైర్మన్ కె వి.ప్రకాశరావు ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా శ్రీముఖ దుర్గఅమ్మవారు కాల భైరవేశ్వర స్వామి నగరేశ్వర స్వామిలను దర్శించుకొని అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం వారి అధ్వర్యంలో అర్చకులు ప్రకాశరావును దేవస్థానం శేషవస్త్రంతో సత్కరించి ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్న గౌడ్, సున్నానారాయణ, నాయబ్ తదితరులు పాల్గొన్నారు.

## జంగంగుంట్లలో పొలం పిలుస్తోంది



కంభం, మేజర్ న్యూస్: మండల పరిధిలోని కంభం, జంగంగుంట్ల గ్రామాలలో శనగ పంట లో విత్తన శుద్ధి ఎరువుల యాజమాన్యంపై పొలంపిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా శనగ పంటలో విత్తన శుద్ధి, ఎరువుల యాజమాన్యం గురించి మండల వ్యవసాయ శాఖ అధికారి షేక్ ముహమ్మద్ వివరించారు. శనగ పంటకు గురించి తగు సలహాలు, సూచనలు రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌ఏ లక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# బండ్లమూడి దాడి నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి: ఆండ్ర మాల్యాద్రి

## రిమ్స్‌లో బాధితులను పరామర్శించిన కెవిపిఎస్ బృందం



ఒంగోలు, మేజర్‌న్యూస్: చీమకుర్తి మండలం బండ్లమోటుకు చెందిన మాదిగలను కులం పేరుతో దూషిస్తూ అగ్రకులానికి చెందినవ్యక్తులు దాడికి పాల్పడటం అమానుషం అని, దాడులకు పాల్పడిన వ్యక్తులను అరెస్టు చేసి సమగ్ర విచారణ చేపట్టాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి డిమాండ్ చేసారు. గత ఆదివారం నాడు జరిగిన దాడిలో తీవ్ర గాయాలై జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న కంట్లం ఏసుదాసు, రామయ్య, ఎలిశమ్మ, మరో ముగ్గురు క్షతగాత్రులను బుధవారం నాడు కెవిపిఎస్ బృందం పరామర్శించింది. సంఘటనకు దారితీసిన విషయాలు వారినుండి తెలుసుకుని, వారికి సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చింది. అనంతరం స్థానిక ఎల్‌బిజి భవనంలో జరిగిన మీడియా సమావేశంలో ఆండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ దళితుల పొలాల్లో గొర్రెలను మేపడంపై ప్రశ్నిస్తే దురుసుగా వ్యవరించడం పై పోలీసుకేసు పెట్టినందుకు కులం పేరుతో దూషిస్తూ అత్యంత పాశవికంగా దాడికి పాల్పడిన ఒనిపెంట శ్రీనివాసులురెడ్డి, ఓబుల్ రెడ్డి తదితరులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘురామ్, సంఘ జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి రాఘవులు పాల్గొన్నారు.

# అఖిల భారతీయ సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షునిగా నారాయణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : అఖిలభారతీయ సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ ప్రకాశంజిల్లా అధ్యక్షులుగా ఒంగోలు పట్టణంకు చెందిన పొగడ్త నారాయణను నియమిస్తూ బుధవారం ఒంగోలు లోని స్థానిక యూనియన్ కార్యలయంలో జాతీయ సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గద్దె త్యాగరాజు చేతుల మీదుగా నారాయణకు నియామక పత్రం అందజేశారు. ఈసందర్భంగా త్యాగరాజు మాట్లాడుతూ జాతీయస్థాయిలో సఫాయి మజ్దూర్ కార్మికుల కొరకు యూనియన్ పాటు పడుతుందన్నారు. దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రతిజిల్లాకు కమిటీల నియామకం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ నాయకులతో పాటుగా రాష్ట్ర మాదిగ సంక్షేమ పోరాట సమితి అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ, విజయ్ కుమార్ ,అప్పారావు, ఆదాము, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# కాలువ ఆక్రమణను ఆపాలంటూ మున్సిపల్ కమిషనర్‌కు వినతి



చీమకుర్తి, మేజర్‌న్యూస్ : స్థానిక జవహర్ హాస్పిటల్ పక్కన ఉన్న కాలువ ఆక్రమణకు గురికాకుండా కాపాడాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ వై. రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. జవహర్ హాస్పిటల్ దగ్గర ఉన్న కాలువ వద్ద వర్షము నీరు వచ్చినప్పుడల్లా వర్షపు నీళ్లు సుమారు 5 అడుగులకు పైగా వర్షపు నీరు ఇళ్ల లోకి వస్తున్నాయని, ప్రస్తుతం డాక్టర్ చిన్న కొడుకు వాళ్ల పాత గోడ పగలగొట్టి కాలువను ఆక్రమించి కాలువ మీదనే గోడ కడుతున్నాడని, గోడను నిలుపుదల చేసి మాకు న్యాయం చేయాలని కోరుతూ నవాబుపేట వాసులు షేక్ లతీఫ్, బత్తుల శేషయ్య, షేక్ బాషా, షేక్ ఎం భాష, షేక్ అఫ్రీజ్, ఎం శీను, పి రాముడు, వెంకట్రావు తదితరులు ఉన్నారు. మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణను వివరణ కోరగా కాలువపై కట్టడాన్ని ఆపడం జరిగిందని, సర్వే చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని వివరణ ఇచ్చారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కదిరి



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి పట్టణానికి చెందిన ఉపాధ్యాయులు బత్తుల రుషేంద్ర కుమార్ కుమారుడు హేమరాజ్,దివ్య వాణి(జడ్జి)ల వివాహ రిసెప్షన్ వేడుక బుధవారం కనిగిరి పట్టణం లోని పవిత్ర ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ వేడుకలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మాజీ ఎంపిటీసి సభ్యులు డిష్ జిలాని కుమార్తె వివాహం ఇటీవల జరిగింది .మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు వారి నివాస గృహానికి వెళ్లి నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, పిడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, వైసీపి నాయకులు షేక్ ఫయాజ్, కదిరి రమణయ్య ,పసుపులేటి అరుణోదర్, బొట్టు శ్రీను ,సయ్యద్ రసూల్ ,జర్నలిస్ట్ పట్నం తిరుపతయ్య మార్తాల రాము, ముత్యాల ప్రతాప్, షేక్ ఖాసిం సాహెబ్ ,చిల్లా సాయి ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెగుళ్ల నివారణకు మందులు పిచికారి చేయాలి



కొమరోలు, మేజర్‌న్యూస్: ఇటీవల వర్షాల కారణంగా పంటలకు తెగుళ్లు నివారించాలన్న చీడపీడల తొలగాలన్న వ్యవసాయ సిబ్బంది తెలియజేసిన మందును పిచికారి చేసి పంటలను కాపాడుకోవాలని బుధవారం ఏర్పాటు చేసిన పొలంబడి కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా అక్కపల్లి, నాగిరెడ్డిపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. వర్షాలు పడడం వలన పొట్ట దశ, గింజ పాలు పోసుకునే దశలో ఉన్న వరి పంటలో తెగుళ్ళ నివారణ కోసం తగు సలహాలు, సూచనలు చేశ్యూరు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు ఎం.కృష్ణారెడ్డి, డి.రవికుమార్, రైతులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఎఒఐ జోనల్ మహాసభ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈ నెల 8,9 తేదీలలో ఖమ్మంలో జరగనున్న ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి ఎఒఐ) సౌత్ సెంట్రల్ జోన్ మహాసభను జయప్రదం చేయాలని యూనియన్ నెల్లూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్రావు పిలుపునిచ్చారు. బుధవారం ఒంగోలు ఎల్ఐసి కార్యాలయంలో మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ 'సేవ్ ఎల్ఐసి (ప్రొటెక్ట్ ఏజెంట్స్)' నినాదంతో ఏర్పడిన ఎల్ఐసి ఎఒఐ ఏజెంట్ల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎల్ఐసి ఎఒఐ ఒంగోలు బ్రాంచి నాయకులు కె.వెంకటేశ్వర్లు, పి.ఆంజనేయులు, సిహెచ్.అమర్‌నాథ్, బి.సుబ్బారావు, ఎ.రామాంజనేయులు, డి.శ్రీనివాసరావు, బి.అంజయ్య, వై.వెంకట్రావు పాల్గొన్నారు.

# బండ్లమూడి దళితులపై దాడిని ఖండించిన జేఏసీ

చీమకుర్తి, మేజర్‌న్యూస్ : మండలంలోని బండ్లముడి గ్రామ, దళితులపై జరిగిన దాడిని ఖండిస్తున్న చీమకుర్తి అణగారిన కులాల ఐక్యవేదిక (జేఏసీ).. దళితులపై జరిగిన దాడి పై వెంటనే విచారణ జరిపి దోషులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దాడికి కారుకులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి అణగారిన కులాల ఐక్యవేదిక (జేఏసీ) అధ్యక్షులు బండ్ల కొండల రావు, ప్రధాన కార్యదర్శి పాలకుర్తి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు దగ్గు సిద్దయ్య, జేఏసీ నాయకులు జంషీర్,మరియు పిన్నిక శ్రీనివాసరావు, అత్యాల దావీదు తదితరులు పాల్గొన్నారు.



# కార్తీక పౌర్ణమి సందర్భంగా రామతీర్థంలో అన్నదానం

## 6వేల మంది భక్తులకు అన్నదానం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: రామతీర్థంలోని శ్రీ యోగివేమన రెడ్ల సేవాసమితి రామతీర్థం ప్రాంగణంలో కార్తీక పౌర్ణమి సందర్భముగా మోక్ష రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తులందరికీ భోజనాలు ఏర్పాటు చేయడమైనది. స్వర్గీయ ఇలవల బలరామిరెడ్డి జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని కమలమ్మ కుమారుడు విజయ మోహన్‌రెడ్డి ఆర్థిక సహకారముతో 6000మందికి భోజనాలు సమకూర్చడమైనది సంస్థ అధ్యక్షులు, ఏఎంసీ మాజీ చైర్మన్ డాక్టర్.మారం వెంకారెడ్డి, ఉపాధ్యక్షులు ఇలవల విజయ మోహన్ రెడ్డి, కార్యదర్శి గంగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, సలహాదారు అంబటి వీరారెడ్డి, జాయింట్ సెక్రటరీ సంగన భక్కిరెడ్డి, పోకూరి రామకృష్ణారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. తొలుత శ్రీ యోగి వేమన చిత్రపటానికి పూలమాలవేసి ఆయనను స్మరించుకొని అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ పవిత్రమైన కార్తీక పౌర్ణమి రోజున 6000మంది భక్తులకు అన్నప్రసాదాన్ని నిస్వార్థంగా తన స్వంతఆర్థికనిధులతో సమకూర్చిన ఇలవల విజయ మోహన్ రెడ్డికి శ్రీ యోగివేమన రెడ్ల సేవాసమితి తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ప్రతి సంవత్సరం ఇలాగే భోజనాలకు ఆర్థిక సహకారం అందించిన అందిస్తున్న రెడ్డి సోదరులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాలవెల్లి సింగారెడ్డి ,బడే అయ్యప్పరెడ్డి, సి.హెచ్ కోటిరెడ్డి, సుబ్బారెడ్డి ,పూనూరి అంకిరెడ్డి, వివిధ గ్రామాల నుంచి వచ్చిన రెడ్డి సోదరులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సహకారాన్ని అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.

# పి.నాయుడుపాలెంలో వైసిపి కోటిసంతాకాల సేకరణ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని పి నాయుడుపాలెం గ్రామంలో బుధవారం ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొంత కరుణాప్రియ, ఎంపిటిసి కూడలి అంజలి మాలకొండయ్య, మాజీ ఎంపిటిసి కూరాకుల సుబ్బారెడ్డి, ఆర్టిఐ వింగ్ బొంత సంతోష్, గ్రామ అధ్యక్షులు దమ్మాలపాటి రమణయ్య, వైస్ సర్పంచ్ కూరాకుల కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు బొజ్జ శ్రీను, గంటనపల్లి గోపాల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బుర్రి శీను, మహిళా అధ్యక్షురాలు తొరటి కొండమ్మ, సిహెచ్ కోటేశ్వరి, బొమ్మల సామేలు, మాలకొండయ్య, బూత్ కమిటీ కన్వీనర్ గంటనపల్లి బాలచంద్ర, బొడ్డు ఏడుకొండలు, బొడ్డు శివ, తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ ఎంపిడిఓగా బాధ్యతల స్వీకరణ



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : మండల ప్రజా పరిషత్ నందు ఈ రోజు నూతనంగా ఎస్. సునీల్ బాబు, డెప్యూటీ ఎంపీడీఓగా బాధ్యతలు స్వికరించారు. టంగుటూరు మండలం ఆలకూరపాడు గ్రామపంచాయతీ గ్రేడ్-1 పంచాయతి సెక్రటరీగా పనిచేస్తూ పదోన్నతిపై నాగులుప్పలపాడు మండలంనకు నియమితులయ్యారని, ఎంపీడీఓ తేళ్ళ. రవి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# గిరిప్రదక్షిణలో భారీగా భక్తులు

త్రిపురాంతకం,మేజర్ న్యూస్. కార్తీక మాసంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ పార్వతిసమేత త్రిపురాంతకేశ్వర స్వామి వార్లను దర్శించుకున్న భక్తులు స్వామివారి కొండ చుట్టూ శివనామస్మరణతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనిగిరిప్రదక్షిణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గిరి ప్రదక్షిణ చేశారు ఈ కార్యక్రమం ప్రతి మాసంలో పౌర్ణమి రోజున స్వామివారి ఆలయం చుట్టూ కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ చేశారు. ఈ కార్యక్రమాన్ని తమిళనాడులోని అరుణాచలంలో చేస్తున్న విధంగా త్రిపురాంతక క్షేత్రంలో కూడా చేయడం ఎంతో ఆనందంగా ఉందని భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.



# సైబర్ క్రైం నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సూర్య ప్రతినిధి బాపట్ల**



బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు,మాదకద్రవ్యాల వలన కలిగే దుష్పరిణామాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థి దశ నుండే చట్టాల పట్ల, ముఖ్యంగా మత్తు పదార్థాల వలన కలిగే దుష్పరిణామాల పట్ల అవగాహన తప్పనిసరిగా ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, ముఖ్యంగా మాదకద్రవ్యాల వలన కలిగే దుష్పరిణామాల పై జిల్లా పోలీస్ అధికారులు విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఉమా మహేశ్వర్ మాట్లాడుతూ, విద్యార్థి దశలోనే మాదకద్రవ్యాల వలలో చిక్కుకుంటే జీవితం అంధకారంగా మారిపోతుందని హెచ్చరించారు. డ్రగ్స్ వాడకం కేవలం వ్యక్తిగత నష్టమే కాక సమాజానికి కూడా ప్రమాదకరమని పేర్కొన్నారు. విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవన విధానం అవలంబించాలని తెలిపారు. సైబర్ నేరాలు రోజు రోజుకి పెరుగుతున్నాయని, డిజిటల్ అరెస్ట్ పలు ఇతర రకాల సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ కు కాల్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని చెప్పారు. గోల్డెన్ అవర్‌లో సమాచారాన్ని అందిస్తే బాధితుల డబ్బు సురక్షితంగా తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వివరించారు. ప్రజల భద్రత, యువత భవిష్యత్తు రక్షణ కోసం బాపట్ల జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.



## కల్లూరు, ఆవులమంద గ్రామాల్లో పొలం పిలుస్తుంది

కురిచేడు, మేజర్‌న్యూస్: ఖరీఫ్ సీజన్లో సాగు చేసినటువంటి ప్రతి పంట తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ తెలిపారు. బుధవారం కురిచేడు మండలంలోని కల్లూరు, ఆవులమంద గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముందుగా గ్రామంలో సాగు చేసినటువంటి వరి, మిరప పంటలను పరిశీలించి తగు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పి.సుధాకర్, గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.





## శివాలయంలో కార్తీకపౌర్ణమి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: కార్తీకపౌర్ణమి సందర్భంగా బుధవారం మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణంలోని అతిపురాతన మహిమాన్వితమైన శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారేసరికి అర్చకులు శ్రీకృష్ణశర్మ అధ్వర్యంలో శ్రీచంద్రమౌళీశ్వరస్వామికి శ్రీకామాక్షి అమ్మవారికి పంచామృత అభిషేకం పూజలు అనంతరం కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భారీగా పాల్గొని స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అదేవిధంగా కార్తీకపౌర్ణమి సందర్భంగా తెల్లవారుజామున మహిళలు భక్తులు దేవస్థానం వచ్చి కార్తీకదీపాలు వెలిగించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. సాయంత్రం దేవస్థానం నిర్వాహకులు ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్తీకదీపాలతో దేవస్థానం ఆవరణ భక్తజన సందడి నెలకొన్నది.

## తుపానుకు సర్వం కోల్పోయిన వృద్ధురాలు

బాపట్ల, మేజర్‌న్యూస్: హృదయ విచార సంఘటన పట్టణ పరిధిలో గల 10వ వార్డు లో చోటుచేసుకుంది. తుఫాను ప్రభావంతో సర్వం కోల్పోయిన పెంద్ర కోటమ్మ (70) వృద్ధురాలు ఆదుకోవాలంటూ అధికారులు ను వేడుకోవడం చూపరులను కంటతడి పెట్టిస్తుంది. బాపట్ల పట్టణం 10వ వార్డు ఆచంట రంగనాయకుల నగర్ నందుగల చిన్న పూరిగుడిసెలో నివాసం ఉంటున్న పెంద్ర కోటమ్మ వృద్ధురాలు సర్వం కోల్పోయి, పది రోజులుగా మురికి నీటిలోనే నివసిస్తూ ఎవరైనా ఆదుకుంటారేమోనని ఆశగా ఎదురు చూడడం విశేషం. కోటమ్మకు కుమార్తెలు, కుమారులు, భర్త అందరూ మరణించి ఒక్క మనువడిని అంటిపెట్టుకొని భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తుంది. కురిసిన భారీ వర్షాలకు ఆసరాగా



ఉన్న పూరిపాక చుట్టూ మురుగునీరుతో నిండిపోవడం వృద్ధురాలకు శాపంగా మారింది. మున్సిపాలిటీ వారు ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాల్లో తల దాచుకొని బయటికి వచ్చిన వృద్ధురాలకు తలదాచుకునే చోటు లేకపోవడం, కట్టుకోవడానికి బట్టలు లేకపోవడం విచారకరం. వెంటనే అధికారులు స్పందించి ఆమె ఆదుకోవాలని కోరుకుంటుంది.



## వర్షపు నీటిని బయటకు పంపే ఏర్పాట్లు

నిజాంపట్నం, మేజర్ న్యూస్: గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే నే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల హరినాద్ బాబు అన్నారు. ఇటీవల రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి నిజాంపట్నం గ్రామంలో రహదారులు వర్షపు నీటితో ముంపుకు గురయ్యాయి. గ్రామ ప్రజలు రహదారులపై వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారు. ప్రజల ఇబ్బందులను గమనించిన ఎంపీపీ మోపిదేవి హరినాథ్ బాబు బుధవారం నిజాంపట్నంలోని ఎస్టీ కాలనీ ఏకలవ్య విగ్రహం వద్ద నుండి జెసిపి, ట్రాక్టర్ల లో సహాయంతో కాల్వలు తవ్వి నిలిచి ఉన్న నీటిని బయటకు పంపి ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నాజర్ ఖాన్, గ్రామస్తులు ఉన్నారు.

## వైద్యశాల ప్రారంభోత్సవంలో చింతలచెరువు

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో డాక్టర్ పెరుగు మురళి కృష్ణ నూతనంగా నిర్మించిన శ్రీ సాయి కృష్ణా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు క్యాజువాలిటీ విభాగాన్ని వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్యరామంలో తురకపల్లి సర్పంచ్ మారంరెడ్డి రవీంద్ర రెడ్డి, యేరువారిపల్లి మాజీ ఎంపీటీసీ



వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, ముక్కు బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జగన్మోహన్‌రెడ్డిని కలిసిన పోశం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మాజీసీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసిన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తాళ్ళు రు మాజీ ఎంపీపీ పోశం మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా నియోజవర్గంలోని కార్యక్రమం గురించి తెలియపరిచారు. మండలంలోని పలు అంశాల గురించి చర్చించడం జరిగిందని ఆయన తెలిపారు.



## చాపలమడుగులో పాఠశాల తనిఖీ

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల విద్యాశాఖ అధికారి ఎండి ఖాసీం మండలంలోని చాపలమడుగు గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి, బోధనా విధానాలపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ క్యాచ్‌మెంట్ ఏరియాలో ఉన్న ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చేరేలా కృషి చేయాలని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు చురుకుగా సహకరించాలి అని తెలిపారు. విద్యా ర్థుల హాజరు, విద్యా ప్రమాణాల మెరుగుదల, పరిశుభ్రత వంటి అంశాలపై కూడా ఆయన ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు.

## మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని పలు వార్డులలో అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, మున్సిపల్ కమీషనర్ పిల్లి కృష్ణ మోహన్ రెడ్డి, పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్ లు బుధవారం శంకుస్థాపనలు చేశారు. పట్టణంలోని 2 వార్డులో కల్వర్టు ,డ్రైనేజి ,5 వ వార్డులో డ్రైనేజి నిర్మాణానికి, 11వ వార్డులో డ్రైనేజి కాలువ నిర్మాణానికి కొబ్బరి కాయలు కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత అధ్యక్షులు



అచ్చాల రవి, నాయకులు బి.సద్గురు మూర్తి, రామసుబ్బారెడ్డి, పచ్చవ శేఖర్, కెఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.



## సరస్వతీదేవి విగ్రహనిర్మాణ పనులు పరిశీలించిన కదిరిబ్రదర్స్

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ప్లస్ కళాశాల ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న సరస్వతీదేవి విగ్రహ నిర్మాణ పనులను బుధవారం కదిరిబాబురావు విద్యాసంస్థల చైర్మన్ కె.వి.ప్రకాశరావు, సెక్రటరీ కరస్పాండెంట్ కదిరిపార్థసారథి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులను త్వరితగతిన నాణ్యతాయుతంగా నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## కార్తికేయకు జన్మదిన శుభాకాంక్షలు



గిద్దలూరు, మేజర్ న్యూస్: పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిశెట్టి ఉదయ్ శంకర్ కుమారుడు వెంకట కార్తికేయకు జన్మదిన శుభాకాంక్షలు బాగా చదువుకొని వాళ్ళ తల్లి దండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆ భగవంతుడు ఆయు ఆరోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించాలని కోరుకుంటూ మీ శ్రేయోభిలాషి భవనాసి వెంకట రామాంజనేయులు తెలిపారు.

## ఘర్షణలో మహిళకు గాయాలు - నిందితుడికి రిమాండు

చిన్నగంజాం మేజర్‌న్యూస్: ఆవులదొడ్డి కొత్తగొల్లపాలెం గ్రామంలో జరిగిన గొడవలో ఓ మహిళ తీవ్రంగా గాయపడింది. ఈ ఘటనపై చిన్నగంజాం పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి: ఆవులదొడ్డి కొత్తగొల్లపాలెం గ్రామానికి చెందిన గడ్డం కోటేశ్వరమ్మ (50)కు అదే గ్రామానికి చెందిన మద్దిన కుటుంబంతో పాత గొడవలు ఉన్నాయని పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో అక్టోబర్ 29 సాయంత్రం ఆరుగంటలన్నర సమయంలో మద్దిన మణికంట శ్రీనివాసులు ఏ మణికంట, అతని తండ్రి సోమయ్య, తల్లి సుజాతలు కోటేశ్వరమ్మ ఇంటికి వెళ్లి గొడవకు దిగారు. ఆ సమయంలో మణికంట కర్రతో దాడి చేయగా, కోటేశ్వరమ్మ నోటి పళ్లు మూడు రాలిపోయాయి. ఫిర్యాదు మేరకు హెచ్‌సీ పి. పెరలింగేశ్వరరావు Cr.No.94/2025 U/s 118(1), 79 r/w 3(5) BNS కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తు అధికారి ఎస్ఐ సీలం రమేష్ విచారణ జరిపి, నవంబర్ 5న ప్రధాన నిందితుడు మణికంట శ్రీనివాసులను అరెస్టు చేసి చీరాల కోర్టుకు తరలించారు. కోర్టు జడ్జి నవంబర్ 19 వరకు రిమాండు విధించారు.